PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com epaper.vaarthasadhya.com

Published From : Rangareddy VOLUME : 01 Issue : 260 Thursday, 10-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ & అమరావతి మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 vaarthasadhya@gmail.com

9951751662 epaper.vaarthasadhya.com

13-22/43, Plot No:203, VV Nagar Colony, Gaddiannaram, Ranga Reddy Dist. - Hyderabad, Telangana 500060

## డిఫెన్స్‌పై భారత్ ఫోకస్!

- పుతిన్‌తో మోదీ భేటీలో రక్షణ సహకారమే కీలక ఎజెండా
- రేపు భారత్‌కు రానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్
- బ్రిక్స్ సమావేశానికి ముందే మోదీతో కీలక భేటీ
- ఎస్-400 వ్యవస్థల అదనపు కొనుగోలుపై చర్చ
- సు-57 ఐదో తరం యుద్ధ విమానాలపై ఇరుదేశాధినేతల చర్చ
- బ్రహ్మోస్ క్షిపణుల ఆధునీకరణపైనా చర్చించే అవకాశం
- సైనిక, సాంకేతిక సహకారంపై ప్రధానంగా దృష్టి
- సు-57 సాంకేతికతను భారత్‌కు అందించేందుకు రష్యా సిద్ధం
- రక్షణ చర్చలకు పుతిన్ రాకతో అంతర్జాతీయంగా పెరిగిన ఆసక్తి
- బ్రిక్స్ కంటే మోదీ-పుతిన్ భేటీపైనే అంతర్జాతీయ ఫోకస్

02



## నేడు భారత్, బంగ్లాదేశ్ సెమీస్

- ఫైనల్ బెర్త్‌పై కన్నేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన
- తొలి సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్
- గ్రూప్ దశలో ఏకపక్ష విజయాలతో జోరుమీదున్న టీమ్ఇండియా
- గత సీజన్‌లో బంగ్లాదేశ్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం లక్ష్యం
- స్మృతీ మంధాన, షెఫాలీ వర్మ, ప్రతికా రావల్ మంచి ఫామ్‌లో
- స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మలపై భారీ ఆశలు
- మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్, రిచా ఘోష్, భార్టి ఫుల్‌మాలీ కీలకం
- భారత బ్యాటింగ్‌ను కట్టడి చేయడమే బంగ్లాదేశ్ లక్ష్యం
- మారుఫా అక్తర్, ఫహిమా ఖాటున్, నహిదాల బౌలింగ్‌పై బంగ్లా ఆశలు
- దుబాయ్ పిచ్‌పై బౌలర్ల ప్రణాళికలే కీలకం
- ఫైనల్ బెర్త్ కోసం ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు

02





02

## టిబెట్‌లో మళ్లీ భూకంపం

- నేపాల్‌లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- 5.3 తీవ్రతతో భూకంపం
- 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- నష్టం వివరాలు ఇంకా వెల్లడి కాలేదు
- భారత భూకంప పరిశోధన కేంద్రం ప్రకారం తీవ్రత 5.0
- గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం
- అప్పట్లో 5.1గా నమోదైన భూకంప తీవ్రత
- 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- వరుస భూకంపాలతో టిబెట్, నేపాల్‌లో ఆందోళన



### బీజేపీ గెలుపును

## ఎవరూ ఆపలేరు

- ఇక ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే..
- తెలంగాణలో అధికారంలోకి వస్తాం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

హైదారాబాద్,

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే బీజేపీ అధిష్ఠానం దృష్టి పూర్తిగా తెలంగాణపైనే ఉంటుందని, రాష్ట్రాన్ని దక్కించుకోవడమే తదుపరి లక్ష్యమని వెల్లడించారు. భద్రాచలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

-మిగతా 2 లో

### ఫామ్‌హౌస్ కేంద్రంగా కేసీఆర్

# కుట్రలు


### స్పీకర్‌కు అండగా ఉంటాం

- దళితులను అవమానిస్తే సహించేది లేదు
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- బీఆర్ఎస్‌కు సామాజిక బహిష్కరణ తప్పదు
- దళితుల అవమానంపై రేవంత్ ఆగ్రహం
- విజయ్‌కుమార్‌తో సమగ్ర దర్యాప్తు
- అసెంబ్లీని అడ్డుకునేందుకు కుట్రలు చేశారని ఆరోపణ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ ఉసిగొల్పారని విమర్శ
- స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని వ్యాఖ్య
- కుట్రలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని సీఎం హెచ్చరిక

హైదారాబాద్,

ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ శాసనసభ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై, మాజీ సీఎం కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు. దేశంలో అణచివేత, దోపిడీ పెరిగిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ ప్రజల స్వేచ్ఛ, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిలబడిందని గుర్తుచేశారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ, చివరికి దళిత సమాజ సామాజికంగా బహిష్కరించాలని సీఎం పిలుపునిచ్చారు. సభలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అప్పులపై నిజాలు బయటకు వస్తాయనే భయంతోనే కేసీఆర్ తన ఎమ్మెల్యేలను ఉసిగొల్పారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్

-మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాలకు రైల్వే లైన్లు

- రూ. 10,021 కోట్లతో భారీ మల్టీ-ట్రాకింగ్
- ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- సికింద్రాబాద్ - కాజీపేట, అరక్కోణం - రేణిగుంట మార్గాలలో మల్టీట్రాకింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్
- దేశవ్యాప్తంగా 17 జిల్లాల్లో 540 కి.మీ మేర పెరగనున్న రైల్వే నెట్‌వర్క్
- 2029-30 నాటికి ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం

02





### ప్రశ్నలకు బదులివ్వలేకనే

## సస్పెన్షన్

- మైకులు ఆపినా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పోరాటం ఆగదు
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో హిట్లర్ నియంతృత్వ పోకడలు
- నిర్బంధం పెరిగితే తిరుగుబాటే
- కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారానికి తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు

హైదరాబాద్,

శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై వేటు వేయడం అంటే ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేయడం కాదని, తెలంగాణ ప్రజలగొంతు నొకడమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు అంటే ప్రతిపక్షాన్ని వేధించడం, టార్గెట్ చేయడం కాదని, ప్రజల సమస్యలపై లోతుగా చర్చించి పరిష్కారం చూపడం అని బుధవారం

-మిగతా 2 లో

### తెలంగాణలో కర్ణాటక

# రూల్స్!

### సోషల్ మీడియాతో యుద్ధానికి సర్కారు సన్నద్ధం

- అసత్యాల కట్టడికి కొత్తగా ఫేక్‌న్యూస్ యాక్ట్
- కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులకు సన్నాహాలు
- తప్పుడు ప్రచారం చేస్తే ఏడేండ్ల జైలు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల జరిమానా

హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాల కట్టడికి కర్ణాటక తరహాలో మిస్ ఇన్ఫర్మేషన్ అండ్ ఫేక్ న్యూస్ యాక్ట్‌ను తెలంగాణలో అమలుకు చర్యలు వేగవంతం చేయనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఫేక్ ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న మిస్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ అమలుకు అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఇదివరకే ఈ బిల్లును రాష్ట్ర కేబినెట్ ముందు ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఇకపై సోషల్ మీడియా వేదికగా నకిలీ

-మిగతా 2 లో






## తీవ్రమైన 'జల' యుద్ధం

- ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడులు
- ప్రతీకారంగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- అమెరికా నౌకపై బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిన టెహ్రాన్
- అమెరికా దాడిలో ఓ చమురు నౌక నీటిలో మునక
- జోర్డాన్‌పై 20 బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ దాడి
- 18 క్షిపణులను కూల్చివేశామని జోర్డాన్ వెల్లడి
- బహెరెన్, కువైట్ సమీపంలోని ట్యాంకర్లకు ఇరాన్ హెచ్చరిక
- ఘర్షణలతో బ్యారెల్ చమురు ధర 100 డాలర్లు దాటింది
- ఇరాన్ దాడులకు ప్రతిసారీ ప్రతీకారం తప్పదన్న అమెరికా
- మధ్యప్రాచ్యంలో ముదిరిన అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు

02

# టిబెట్‌లో మళ్లీ భూకంపం..



- -నేపాల్‌లో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- -5.3 తీవ్రతతో భూకంపం
- -35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- -భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- -నష్టం వివరాలు ఇంకా వెల్లడి కాలేదు
- -భారత భూకంప పరిశోధన కేంద్రం ప్రకారం తీవ్రత 5.0
- -గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం
- -అప్పట్లో 5.1గా నమోదైన భూకంప తీవ్రత
- -10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- -వరుస భూకంపాలతో టిబెట్, నేపాల్‌లో ఆందోళన

టిబెట్ లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో పొరుగు దేశమైన నేపాల్ లోనూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రిక్టర్ స్కేలు పై ఈ భూకంప తీవ్రత 5.3 గా నమోదైంది. యూరోపియన్-మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ వెల్లడించింది. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు ఈ సంస్థ పేర్కొన్నది.కాగా భారత జాతీయ భూకంప పరిశోధన కేంద్రం మాత్రం భూకంప తీవ్రతను 5.0 గా నిర్ధారించింది. టిబెట్‌లో సంభవించిన ఈ భూకంపం కారణంగా నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో, భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం వల్ల సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన అధికారిక వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది. గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అప్పట్లో దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైందని, భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

# బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

(మొదటి తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ మంత్రి ఢిల్లీకి అక్రమ మార్గాల్లో మూటలు పంపుతున్నారని, గతంలో కేసీఆర్ పాలనలోనూ అదే మంత్రి బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇస్తున్న ఉచిత సన్న బియ్యం, ఇళ్ల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. గతంలో రజాకార్ల పాలనను తలపించిన కేసీఆర్ సర్కార్ మెడలు వంచింది బీజేపీయేనని గుర్తుచేశారు. "నాపై 109 అక్రమ కేసులు నమోదు చేసినా నేనెప్పుడూ వెనకడుగు వేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి. పోలీసు కేసులకు అస్సలు భయపడాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. దేశాన్ని సుదీర్ఘకాలం ఏలిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని, తెలంగాణలో కూడా ఆ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# ప్రశ్నలకు బదులివ్వలేకనే సస్పెన్షన్

(మొదటి తరువాయి)

విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మూడు రోజులుగా సాగుతున్న సమావేశాల్లో ఒక ప్రజా సమస్యపైనైనా సమగ్ర చర్చ జరిగిందా? ఏ ఒక ప్రభుత్వ విధానంపైనైనా స్పష్టత ఇచ్చారా? అని ప్రశ్నించారు.


సభలో తమ గొంతు వినిపించాలంటూ వేల మంది వినతులు

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని తెలిసి రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో తమను కలిసి వందలాది వినతిపత్రాలు అందజేశారని హరీశ్‌రావు వెల్లడించారు. తమ బాధలను, సమస్యలను శాసనసభ వేదికగా లేవనెత్తాలంటూ ప్రజలు, ఉద్యోగులు, యువకులు నిరంతరం ఫోన్లు చేస్తూ మెసేజ్‌లు పెడుతున్నారని తెలిపారు. ప్రజలు తమ గొంతును అసెంబ్లీలో వినిపించాలని ప్రాధేయపడుతుంటే, చర్చ జరగకుండా తమను బలవంతంగా బయటకు పంపించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇకట్లకు గురవుతున్నారని ఆరోపించారు.రాజకీయ వార్తలు చదవండి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేస్తారని ఆర్టీసీ కార్మికులు, నిషేధిత జాబితా నుంచి తమ భూములను ఎప్పుడు తొలగిస్తారని రైతులు, జీవో 97ను ఎప్పుడు రద్దు చేస్తారని పాలిటెక్నిక్ విద్యార్థులు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. వీటితోపాటు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు, డీఏ, పీఆర్సీ కోసం ఉద్యోగులు, కారుణ్య నియామకాల కోసం సింగరేణి కార్మికులు, పెన్షన్ల పెంపు కోసం వృద్ధులు కండ్లల్లో ఒత్తులు వేసుకొని చూస్తున్నారని, ఈ అంశాలన్నీ సభలో ప్రస్తావనకు వస్తే జవాబు చెప్పలేమన్న భయంతోనే ప్రభుత్వం తమను సస్పెండ్ చేసి పారిపోయిందని దుయ్యబట్టారు.

మైకులు కట్ చేసినా.. ప్రజాక్షేత్రంలో గొంతును నొకలేరు

శాసనసభలో మైకులు కట్ చేసి, సభ్యులను సస్పెండ్ చేసి బలవంతంగా గొంతు నొకవచ్చేమో గానీ ప్రజాక్షేత్రంలో తమ గళాన్ని ఆపడం ఎవరి తరమూ కాదని హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూస్తే, ప్రజాసమస్యలపై బీఆర్‌ఎస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతుందని తేల్చిచెప్పారు. అధికారం శాశ్వతం కాదని, నియంతృత్వ వైఖరితో ఎకువ కాలం ప్రజాస్వామ్యాన్ని బందీ చేయలేరని హెచ్చరించారు. గతంలో తనకు హిట్లర్ ఆదర్శమని స్వయంగా చెప్పుకున్న రేవంత్‌రెడ్డి, నేడు అదే తరహా నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నిరంకుశ పాలకులు చరిత్ర ఇచ్చే తీర్పు నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. తెలంగాణ సాధించిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతల వ్యక్తిగత దూషణలు, రాజకీయ కక్షసాధింపు చర్యలను రాష్ట్ర ప్రజలు అత్యంత నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు.

# నేడు భారత్, బంగ్లాదేశ్ సెమీస్



దుబాయ్ (యుఏఈ) : అజేయ రికార్డుతో సెమీఫైనల్‌కు చేరుకున్న భారత మహిళల జట్టు.. నేడు ఫైనల్ బెర్త్‌పై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. గ్రూప్ దశలో ఏకపక్ష విజయాలు నమోదు చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ సేన నేడు కీలక సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. గత సీజన్‌లో బంగ్లాదేశ్ చేతిలో భంగపడిన టీమ్ ఇండియా.. నేడు ఆల్‌రౌండ్ షోతో ఫైనల్లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంది. మహిళల ఆసియా కప్‌లో భారత్, బంగ్లాదేశ్ తొలి సెమీఫైనల్ పోరు నేడు.

జోరుమీదున్న భారత్

టైటిల్ ఫేవరెట్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన టీమ్ ఇండియా గ్రూప్ దశలో ఆ ట్యాగ్‌కు న్యాయం చేసింది. ఓపెనర్ స్మృతీ మంధాన పరుగుల వరద పారిస్తుండగా.. స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మలు మ్యాజిక్ చేస్తున్నారు. స్మృతీ మంధాన, షెఫాలీ వర్మ, ప్రతికా రావల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భార్తి ఫుల్‌మాలీ తమదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డారు. దీప్తి వర్మ, ప్రేమ రావత్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, నందని శర్మలు నిలకడగా రాణిస్తున్నారు. దీంతో భారత్ నేడు సెమీఫైనల్లో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

బౌలర్లపైనే భారం


గత ఆసియా కప్‌లో భారత్‌పై సంచలన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేడు సెమీఫైనల్లోనూ అటువంటి ప్రదర్శన పునరావృతం చేయాలనే ఆలోచనతో కనిపిస్తోంది. స్వింగ్ బౌలర్ మారుఫా అక్తర్, ఫహిమా ఖాటున్, నహిదాలపై బంగ్లాదేశ్ ఎక్కువుగా ఆశలు పెట్టుకుంది. భారత బ్యాటింగ్ లైనప్‌ను స్వల్ప స్కోరుకు పరిమితం చేయటమే బంగ్లాదేశ్ గేమ్ ప్లాన్‌గా కనిపిస్తోంది. దుబాయ్ పిచ్ పరిస్థితుల్లో ఎవరి బౌలింగ్ ప్రణాళికలు పట్టాలెక్కుతాయో చూడాలి.

# ఫామ్‌హౌస్ కేంద్రంగా కేసీఆర్ కుట్రలు

(మొదటి తరువాయి)

అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు.

కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు. ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యలు చర్చకు వస్తే తమ గుట్టు రట్టవుతుందనే భయంతోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుట్రకు తెరతీశారని ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొల్పి సభకు పంపించారని మండిపడ్డారు. ఎక్కడైతే ఈ కుట్రకు తెరలేపిందని ఆరోపించారో.. అదే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి డప్పులు వాయించేందుకు ప్రయత్నిస్తే అక్కడ శుద్ధీకరణ చేశారని రేవంత్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఇల్లే నిరసనలో పాల్గొన్న మైదానాన్ని శ్రీరామసేన శుద్ధీకరణ చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటన తెలంగాణలోనూ చోటుచేసుకుందని



వ్యాఖ్యానించారు. స్పీకర్ స్థానాన్ని అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని సీఎం పేర్కొన్నారు. సభలో సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజాసమస్యలపై చర్చకు సహకరించాలని కోరారు. శాసనసభ ప్రారంభానికి ముందు రోజు రాత్రి ఫామ్‌హౌస్‌లో సమావేశమై, సభను ఏ విధంగా అడ్డుకోవాలో పథకం రచించారని మండిపడ్డారు. దేశంపై దాడి చేసిన ఉగ్రవాదులకు, సభలో స్పీకర్ స్థానాన్ని, అధికారులను ఉన్మాదంతో అవమానించిన బీఆర్ఎస్ నేతలకు ఏమాత్రం వ్యత్యాసం లేదని ఘటనపై వ్యాఖ్యానించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులు నిరసన తెలిపి వచ్చిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడంపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే తమ పార్టీ నేతలు ఈ శుద్ధీకరణకు పాల్పడ్డారని ఆ రోజే స్పష్టమైందన్నారు. సమాజాన్ని దొరలు, దళితులు అని రెండుగా విభజించే నైజం కేసీఆర్‌దని విమర్శించారు. నేలను శుద్ధి చేయాలని ఆక్రోశం వెళ్లగక్కారు. ఈ వరుస పరిణామాలపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని, కుట్రలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ ఘటనలపై సమగ్ర దర్యాప్తు కోసం అధికారి విజయ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు సభలో ప్రకటించారు. గత కొన్ని రోజులుగా జరిగిన కుట్రలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, శాంతిభద్రతల సమస్యలు, విధుల్లో ఉన్న పోలీసులపై జరిగిన దాడులన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతుందని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన వారిని ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించదని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కొంతమంది కోర్టుల నుంచి బెయిల్ రావచ్చు కానీ, ప్రజల మనస్సుల్లో వారి పాపాలు ఎప్పటికీ చెరిగిపోవని అన్నారు. నిజాం రాజ్యాన్నే మట్టికరిపించిన తెలంగాణ గడ్డపై ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు చేసేవారిని ఉప్పుపాతర వేయడం ఖాయమని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

# తెలుగు రాష్ట్రాలకు రైల్వే లైన్లు

- రూ. 10,021 కోట్లతో భారీ మల్టీ-ట్రాకింగ్
- ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- సికింద్రాబాద్ - కాజీపేట, అరక్కోణం - రేణిగుంట మార్గాలలో మల్టీట్రాకింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్
- దేశవ్యాప్తంగా 17 జిల్లాల్లో 540 కి.మీ మేర పెరగనున్న రైల్వే నెట్‌వర్క్
- 2029-30 నాటికి ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం



న్యూఢిల్లీ,

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ పరిధిలో 17 జిల్లాల మీదుగా ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారమిక్కడ సమావేశమైన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 10,021 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 540 కి.మీ. మేర భారత రైల్వే పరిధిని పెంచే ఈ ప్రాజెక్టులను 2029-30 నాటికి పూర్తి చేసేలా ప్రణాళికల రూపకల్పన జరిగినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

ప్రాజెక్టుల వివరాలు

- –అరక్కోణం – రేణిగుంట 3, 4వ లైన్ – 77 కిలోమీటర్లు
- – వైట్ ఫీల్డ్ – బంగారుపేట 3, 4వ లైన్ – 47 కిలోమీటర్లు
- – హోసూర్ – ఒమలూర్ డబ్లింగ్ (రెండు లైన్ల నిర్మాణం) – 147 కిలోమీటర్లు
- – సేలం – కరూర్ – దిండిగల్ డబ్లింగ్ – 159 కిలోమీటర్లు
- – సికింద్రాబాద్ మల్టీ ట్రాకింగ్ (ఘటకేసర్) – కాజీపేట్ – 110 కిలోమీటర్లు

ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు అనుసంధానం

పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఈ ప్రాజెక్టులను రూపొందించారు. సమగ్ర ప్రణాళిక, భాగస్వాముల సంప్రదింపుల ద్వారా మల్టీ మోడల్ అనుసంధానతను, రవాణా సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ ప్రాజెక్టుల ఉద్దేశం. ప్రజలు, సరుకులు, సేవల రవాణాకు అంతరాయం లేని అనుసంధానతను ఇవి అందిస్తాయి. ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 52 లక్షల జనాభా గల దాదాపు 2,121 గ్రామాలకు అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి.

ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టుల ద్వారా తిరుపతి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం (తిరుత్తణి), శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం (తిరుచానూరు), కోటిలింగేశ్వర దేవాలయం, శ్రీ నీల భైరవేశ్వర స్వామి ఆలయం, బంగారు తిరుపతి, కోలార్ బంగారు గనులు, హోగెనక్కల్ జలపాతం, హోసూర్ కోట, మెట్టూర్ డ్యామ్, కొడైకెనాల్ కొండలు, సత్యమంగళం వన్యప్రాణుల అభయారణ్యం, నమక్కల్ ఆంజనేయర్ ఆలయం, నమక్కల్ కోట, కళ్యాణ పశుపతేశ్వర ఆలయం, యాదగిరిగుట్ట ఆలయం, భువనగిరి కోట, సురేంద్రపురి, స్వర్ణగిరి ఆలయం వంటి దేశవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు రైలు అనుసంధానం మెరుగవుతుంది. బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహారధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువులు వంటి వస్తువుల రవాణాకు ఈ ప్రాజెక్టులు కీలక మార్గాలు. ఈ పెంపుదల ద్వారా ఏటా అదనంగా 47 ఎంటీపీఏ (ఏడాదికి మిలియన్ టన్నుల) సరుకు రవాణా సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.

# తెలంగాణలో కర్ణాటక రూల్స్!

(మొదటి తరువాయి)

వార్తలు ప్రచారం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల నుంచి 10 లక్షల జరిమానా విధించే విధంగా కఠిన చట్టాలను అమలు చేయనున్నారు. అదేవిధంగా తప్పుడు వార్తలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి కోర్టుకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించనున్నారు. ఈ చర్యలు తప్పుడు సమాచారం వల్ల జరిగే నష్టాన్ని తగ్గించి, బాధితులను త్వరగా శిక్షించడానికి దోహద పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ జీవోలను కూడా మార్ఫింగ్ చేయడంపై సర్కారు సీరియస్‌గా పరిగణిస్తోంది.

కొత్త చట్టాలకు శ్రీకారం

సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలు, బాడీ షేమింగ్‌లు, తప్పుడు కథనాల కట్టడికి కొత్త చట్టాలకు శ్రీకారం చుడుతోంది. ఇకపై వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టా, యూట్యూబ్‌లో రాజకీయ నేతలపై అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర, అవమానకర రీతిలో సందేశాలు, ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా అనుచిత పోస్టులపై ఫేక్‌న్యూస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయనున్నారు. వెరసి రాష్ట్రంలో సోషల్‌మీడియాలో గీత దాటితే కేసులు నమోదు కటకటాల పాలు చేసేందుకు ప్రభుత్వం కొత్త చట్టాల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


**ప్రత్యేక సెల్**

రాష్ట్ర పోలీసు శాఖలో సోషల్ మీడియాకు మూకు తాడు వేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. అటు రాజకీయ, ఇటు పోలీస్ శాఖలపై వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకునేందుకు స్పెషల్ టీంలను రంగంలోకి దించనున్నారు. సామాజిక మాధ్యమాలలో ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వీరిపై ఇప్పటి వరకు ఐటీ చట్టం కింద కేసులు, రౌడీషీట్లు తెరవడంతో పాటు వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేసేందుకు సర్కారు సమాయత్త మౌతోంది. రెచ్చగొట్టే పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం, షేర్ చేయడం కూడా నేరంగా పరిగణించనున్నారు.

**ఊరు.. పేరు లేని పీడీఎఫ్ పత్రికలపై**

ఆర్ఎన్ఐ, ఊరుపేరు మార్కెట్లో దర్శనమిస్తున్న పీడీఎఫ్ పత్రికలపై పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. టీఎల్ నంబరు లేకుండా పత్రికలలో ఊహాజనిత వార్తలు ప్రచురించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ఈ తరహా పీడీఎఫ్ పత్రికలను గుర్తించాలని పీఆర్ఓజిఐ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖకు ఆదేశాలిచ్చింది. ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా మేరకు పోలీసులు సైతం జిల్లాలలోని పీడీఎఫ్ పత్రికల సమాచారాన్ని సేకరించి స్థానిక పోలీసు లకు నివేదిక ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇక పోలీసు యంత్రాంగం ఊరు, పేరు లేని పత్రికలను నిర్వహిస్తున్న వారిపై తగినచర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.


# తీవ్రమైన 'జల' యుద్ధం



జనరల్ డెస్క్)

మధ్యప్రాచ్యంలో 'జల' యుద్ధం తీవ్ర మైంది. అమెరికా సైనిక దళాలు మంగళవారం ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లపై దాడి చేశాయి. వీటిలో ఒక దానిని నీటిలో ముంచేశాయి. దీనికి ప్రతీకారంగా అమెరికా నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అంతేకాక జోర్డాన్‌లోని అమెరికా సైనిక ఆస్తులను లక్ష్యంగా చేసుకొని వరుసగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఇదిలావుండగా అమెరికా-ఇరాన్ ఘర్షణలు, సౌదీ అరేబియాలో హౌతీల దాడుల నేపథ్యంలో చమురు ధర బుధవారం బ్యారల్‌కు వంద డాలర్లు దాటింది. జూలై తర్వాత చమురు ధర ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో నాలుగు ముడి చమురు రవాణా నౌకలపై, పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ చమురు ఎగుమతులకు కేంద్రంగా ఉన్న ఖర్గ్ దీవి సమీపంలో ఓ నౌకపై దాడి చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. వీటిలో ఎం/టీ రెస్కో అనే నౌక మంటల్లో చిక్కుకొని గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మునిగిపోయింది. తాను లక్ష్యంగా చేసుకున్న నౌకలపై దాడి చేయడానికి ముందు వాటిని వదిలేసి వెళ్లిపోవాలని సిబ్బందిని అమెరికా దళాలు ఆదేశించాయి. రెండు నౌకలలోని సిబ్బందిని లైఫ్‌బోట్లలో ఒడ్డుకు చేర్చారు. గత రెండు రోజులుగా తన నౌకలపై ఇరాన్ రెండుసార్లు దాడులకు ప్రయత్నించడంతో అమెరికా ప్రతిదాడులకు దిగింది. అమెరికా నౌక ఇరాన్ క్షిపణులను తప్పించుకొని ప్రాంతీయ జలాలలో గస్తీని కొనసాగిస్తోందని సెంట్‌కామ్ తెలియజేసింది. అమెరికా దాడులపై మండిపడిన ఇరాన్ సేనలు జోర్డాన్‌పై పెద్ద ఎత్తున క్షిపణు లను ప్రయోగించాయి. అమెరికా దళాలు ఉపయోగిస్తున్న మువఫ్ఫాక్ సాల్టీ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపాయి. ఇరాన్ వైపు నుంచి 20 బాలిస్టిక్ క్షిపణులు దూసుకొచ్చాయని, వాటిలో 18 క్షిపణులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు విజయ వంతంగా ధ్వంసం చేశాయని, రెండు క్షిపణులు నిర్జన ప్రాంతాలలో పడ్డాయని జోర్డాన్ చెప్పింది. కాగా బహెరెన్, కువైట్ ఓడరేవుల సమీపంలో ఉన్న చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. నౌకలు లంగరు వేసి ఉన్నా లేదా ఓడరేవులలో నిలిచి ఉన్నా వెంటనే వదిలేయాలని ఐఆర్‌జీసీ సూచించింది. అయితే ఇరాన్ తమ నౌకలపై దాడి చేసిన ప్రతిసారీ తాము ప్రతీకార దాడులు జరుపుతామని కొలంబియా పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో హెచ్చరించారు.

# డిఫెన్స్‌పై భారత్ ఫోకస్!



నేషనల్ బ్యూరో:

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రేపు (శుక్రవారం) భారత్‌కు రానున్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం కోసం ఆయన వస్తున్నారు. సెప్టెంబరు 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత మంటపంలో ఈ సదస్సు జరుగుతుంది. అంతకుముందే మోడీతో పుతిన్ కీలక భేటీలో పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఈ సమావేశంలో డిఫెన్స్ సహకారం పైనే ఇరుదేశాధినేతలు ప్రధానంగా చర్చిస్తారని తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, రష్యా తయారు చేసిన ఐదో తరం సు-57 ఫైటర్ జెట్, బ్రహ్మోస్ మిస్సైల్స్ అప్‌గ్రేడ్ చేయడంపై మోడీ, పుతిన్ చర్చించనున్నట్లు సమాచారం. మిలిటరీ, టెక్నికల్ సహకారంపై ఈ భేటీలో ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్లు రష్యా అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలియజేశారు. కొంతకాలంగా తమ ఐదో తరం సు-57 ఫైటర్ జెట్‌లను భారత్‌కు అమ్మడంతోపాటు, వాటి టెక్నాలజీని కూడా పూర్తిగా భారత్‌కు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు రష్యా పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత్ కూడా ఐదో తరం ఫైటర్ జెట్స్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. అలాగే ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత రక్షణలో కీలక పాత్ర పోషించిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను కూడా అదనంగా కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. స్వయంగా పుతిన్ వచ్చి రక్షణ చర్చలు జరపనున్న నేపథ్యంలో.. బ్రిక్స్ సమావేశం కన్నా ఈ భేటీపై అంతర్జాతీయంగా ఫోకస్ పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎస్-400 డెలివరీలపై చర్చ

రష్యాతో ఐదు ఎస్-400 ట్రయంఫ్ సిస్టంల కోసం 2018లోనే 5.43 బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత్ చేసుకుంది. వీటిలో మూడింటిని రష్యా ఇప్పటికే డెలివరీ చేయగా.. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మిగతా రెండింటి డెలివరీ ఆలస్యమైంది. వీటిని ఈ ఏడాదిలోనే అందిస్తామని రష్యాస్తోంది. ఇక వ్యూహాత్మకంగా మరింత కీలకమైన అంశం సు-57 ఫైటర్ జెట్స్ అని చెప్పొచ్చు. ఈ జెట్స్‌ను భారత్‌కు అమ్మే అంశం పుతిన్ ఎజెండాలో ప్రధానంగా ఉందని పెస్కోవ్ తెలిపారు. భారత వాయుసేన తమ కాంబ్యాట్ ఎయిర్‌క్రాఫ్ట్ సంఖ్యను బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. ఈ ఐదో తరం ఫైటర్ జెట్ ఎయిర్‌ఫోర్స్‌కు అందితే ఐఏఎఫ్‌కు అనూహ్య బలం చేకూరనుంది. భారత్ మాత్రం కేవలం జెట్స్ కొనడం కంటే వాటి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేసుకొని, స్థానికంగానే సు-57 జెట్స్‌ను తయారు చేయాలని ఆలోచిస్తోంది. భారత సైంటిస్టులు ఈ విచారాలు అడుగుతున్నట్లు పెస్కోవ్ కూడా ధ్రువీకరించారు. వీటితోపాటు భారత సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ 'బ్రహ్మోస్'ను అప్‌గ్రేడ్ చేసే అంశంపై కూడా పుతిన్, మోడీ భేటీలో చర్చ జరగనున్నట్లు పెస్కోవ్ వెల్లడించారు.

వార్త సంధ్య
vaartha sandhya
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# గుంపెళ్లగూడెం నూతన డీజే ఘనంగా పూజా కార్యక్రమం

**అజ్మీరా సాయికి నాయకులు, గ్రామ పెద్దలు, మిత్రుల శుభాకాంక్షలు**



**సింగరేణి ప్రతినిధి; (వార్త సంధ్య )**
గుంపెళ్లగూడెం గ్రామంలో నూతన డీజేకు ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన అజ్మీరా సాయి నూతనంగా డీజేను కొనుగోలు చేసిన సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి శుభారంభం చేశారు. నూతన డీజే వాహనానికి వేదోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన డీజేతో గ్రామంలో జరిగే వివాహాలు, శుభకార్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు మరింత ఉత్సాహం, సందడి తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మిత్రులు హాజరై అజ్మీరా సాయికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన డీజే వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని, మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గూగులోత్ కృష్ణవేణివీరబాబు. భూక్యా శంకర్. (ఉప సర్పంచ్) ఆంగోత్ రత్యా. బానోత్ బౌసింగ్. భూక్యా సైదులు. (కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు). భూక్య సోములు. బానోత్ సక్రు. భూక్య వీరన్న. బానోత్ లచ్చు. మండల కాంగ్రెస్ లీడర్ ఇమ్మడి తిరుపతిరావు. భానోత్ వీరన్న(చక్రం). భూక్య కృష్ణ. భూక్యా లాలు. ఆర్కే రామకృష్ణ. పాల్గొన్న వారంతా అజ్మీరా సాయిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# జే ఎన్ టీ యు హెచ్ క్యాంపస్‌లో విద్యార్థినిపై వేధింపులు

**x కఠిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు వినతి**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి**
జెఎన్‌టియుహెచ్ క్యాంపస్‌లో ఓ విద్యార్థినిపై జరిగిన వేధింపుల ఘటనపై విశ్వవిద్యాలయం పరిపాలనా విభాగం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సాధారణ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్‌కు వారు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.
ఈ ఘటనలో బాధితురాలికి మద్దతుగా నిలిచిన స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరమ్ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని, వారిపై విధించిన హాస్టల్ సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు కోరారు. అలాగే, అర్ధరాత్రి వేళల్లో హాస్టళ్లలోకి అక్రమంగా ప్రవేశించి భయాందోళనలు సృష్టించిన బయటి వ్యక్తులు, పార్ట్-టైమ్ పిహెచ్‌డి స్కాలర్లపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో రాజకీయ జోక్యాన్ని అరికట్టి, విద్యార్థులందరికీ సురక్షితమైన వాతావరణాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చీఫ్ సెక్రటరీ రాతపూర్వక హామీతో - - "ఛలో హైదరాబాద్" తాత్కాలికంగా వాయిదా



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 9. :**
ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టీజీ ఈ జెఏసి రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపును ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీని విశ్వసించి తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది.
ప్రధాన డిమాండ్లు:
పి ఆర్ సిను 51 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి
పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే మంజూరు చేయాలి
ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన సుమారు ?10,000 కోట్ల బకాయిలను విడుదల చేయాలి
సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి
నూతన ఉద్యోగుల వైద్య భీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
చీఫ్ సెక్రటరీ శ్రీ సంజయ్ జాజూ, ఐఏఎస్ ఇచ్చిన రాతపూర్వక హామీ మేరకు ఈ నెల 18వ తేదీన ప్రభుత్వంతో చర్చలు జరగనున్నాయి.
18-09-2026న ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం రాకపోతే, 19-09-2026న అత్యవసర సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుంది.
ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాము.
ఉద్యోగుల ఐక్యత -- మన బలం

# సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలో అక్రమ నిర్మాణాల ఆరోపణలు

**జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనంపై స్థానికుల ప్రశ్నలు**

**-అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని ఆరోపణలు**

**-ఫిర్యాదులు చేసినా చర్యలు ఎందుకు లేవని ప్రశ్నిస్తున్న స్థానికులు**

**-స్టాప్ వర్క్ నోటీసులు జారీ చేశారా? లేదా? అని ఆరా**

**-విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్**

**హైదరాబాద్, వార్త సంధ్య:**
సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలో కొనసాగుతున్న ఓ నిర్మాణంపై స్థానికుల నుంచి పలు ఆరోపణలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణం సంబంధిత అనుమతులు, ఆమోదిత ప్రణాళికకు విరుద్ధంగా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంపై వారు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నట్లయితే వాటి వివరాలను సంబంధిత అధికారులు స్పష్టంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఫిర్యాదులపై చర్యలు ఎక్కడ?**
సాధారణంగా అనుమతుల ఉల్లంఘనలకు సంబంధించి సంబంధిత మున్సిపల్ నిబంధనల ప్రకారం అధికారులు పరిశీలన నిర్వహించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే తగిన నోటీసులు, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలోని ఈ నిర్మాణంపై ఫిర్యాదులు అందినట్లయితే ఇప్పటివరకు అధికారులు ఏ చర్యలు తీసుకున్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



**-స్టాప్ వర్క్ నోటీసు జారీ చేశారా?**
**-షోకాజ్ నోటీసు ఇచ్చారా?**
**-స్థల పరిశీలన నిర్వహించారా?**
**-నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్లాన్ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా?**
అనే అంశాలపై అధికారికంగా వివరాలు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల మౌనంపై అనుమానాలు**
ఫిర్యాదులు ఉన్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికుల్లో పలు అనుమానాలకు కారణమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే నిర్మాణ పనులు కొనసాగుతున్నాయా? లేక సంబంధిత అనుమతులు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయా? అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.
అధికారులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం కంటే, నిర్మాణానికి సంబంధించిన రికార్డులు, అనుమతులు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ప్రజల ముందుంచితే వాస్తవాలు స్పష్టమవుతాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**విజిలెన్స్ విచారణకు డిమాండ్**
సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలో పక్కింటి నంబర్ 80 సమీపంలో జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్న ఈ నిర్మాణంపై సమగ్ర స్థల పరిశీలనతో పాటు అవసరమైతే విజిలెన్స్ స్థాయి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఆమోదిత భవన ప్రణాళిక, స్థల పరిశీలన నివేదిక, ఫిర్యాదుల వివరాలు, ఇప్పటివరకు అధికారులు తీసుకున్న చర్యలను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.

**చట్టం అందరికీ సమానంగా అమలు కావాలి**
అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు. సాధారణ ప్రజల నిర్మాణాల విషయంలో నిబంధనలు కఠినంగా అమలు చేస్తే, ఇతర నిర్మాణాల విషయంలో కూడా అదే ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారికంగా తేలితే, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే సమయంలో నిర్మాణం అన్ని అనుమతులతో జరుగుతున్నట్లయితే ఆ విషయాన్ని కూడా అధికారికంగా వెల్లడించి అనుమానాలకు తెరదించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.
సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలోని ఈ నిర్మాణంపై సంబంధిత అధికారులు త్వరితగతిన విచారణ జరిపి వాస్తవాలను వెల్లడిస్తారా? లేక ఫిర్యాదులు పెండింగ్‌లోనే ఉంటాయా? అనేది వేచి చూడాల్సి ఉంది.

# సెప్టెంబర్ 18న చలో హైదరాబాద్ ఆదివాసి ఆత్మఘోష మా ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలి







**- తుడుం దెబ్బ ఆధార సొసైటీ సంఘాల మేరకు తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణ లక్ష్మయ్య కోరారు**

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 9.** : సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ తెగల జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఇంద్ర పార్క్ వద్ద 18న జరిగే మహాధర్నను విజయవంతం చేయాలని కోరారు లంబాడీల వలసలతో ఆదివాసి రాజ్య ఫలాలు అందుకోలేకపోతున్నారని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు లంబాడీలు ఎస్టీ రిజర్వేషన్ ఉపయోగించుకొని ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా కొనసాగుతున్నారని పోలీస్ డిపార్ట్మెంట్లో డిఎస్పి సీఐ సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులు వాళ్లే అనుభవిస్తున్నారని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రేంజర్లు బీట్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు కొనసాగుతున్నారని ఐటిఐ నిర్వహిస్తూ టీచర్లుగా వాళ్ళ లబ్ధి పొందుతున్నారని గిరిజన కార్పొరేషన్ కిందిస్థాయి నుండి కమిషనర్ వరకు లంబాడీలు ఉన్నారని ఆయన ఆరోపించారు రాజకీయంగా ఎస్టీ రిజర్వేషన్ ఉపయోగించుకొని ఎంపీ ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్లు రాజకీయ బలపడి ఆదివాసులకు చదవాల్సిన ఏజెన్సీ వైన్ షాపులు పెట్రోల్ బంకులు గ్యాస్ డీలర్లు దొంగ ఏజెన్సీ సర్టిఫికెట్లు పొంది లంబాడీలు దొడ్డదారిన ఆదివాసీలకు అందవలసిన అందకుండా ఆయన ఆరోపించారు షెడ్యూల్ తెగల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు 50 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా లంబాడీలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న వారిని ఆదివాసీలకు చేయూతనివ్వాలని ఆయన కోరారు ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధార్ సొసైటీ ఇతర సంఘాలు రాష్ట్ర కమిటీ ఏర్పడి భారీ ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అడ్వకేట్ సోటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 తేదీన ఆదివాసి ఆత్మ ఘోష మహాధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఆధార్ సొసైటీ గొంది వెంకటరమణ మాట్లాడుతూ ఆదివాసులకు అండగా ప్రభుత్వం నిలబడాలని ఏజెన్సీల బలమైన పోరాటాలకు పాట్లు అందరు కలిసి రావాలని ప్రభుత్వం ఆదివాసీలకు చేయూత ఇవ్వాలని కోరారు తుడుం దెబ్బ గొట్టం కనకయ్య మాట్లాడుతూ ఇందిరా పార్క్ వద్ద 18వ తేదీన జరిగే ఆదివాసి ఆత్మఘోష మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు షెడ్యూల్ తెగల జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఆయన కోరారు ప్రత్యేక కమిషన్ ఆదివాసులకు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు బొంది వెంకటరమణ రిటైర్డ్ డి ఈ మాట్లాడుతూ సెప్టెంబర్ 18న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు మెట్ల పాపయ్య మాట్లాడుతూ ఆదివాసులకు చెందవలసిన ప్రభుత్వ పథకాలను లంబాడిలు వినియోగించుకొని లబ్ధి పొందుతున్నారని ఆయన ఆరోపించారు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధార్ సొసైటీలు చేస్తున్న పోరాటానికి అందరూ కలిసి రావాలని ఆయన కోరారు

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

**సింగరేణి ప్రతినిధి,సెప్టెంబర్ 09(వార్త సంధ్య ):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కారేపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీటింగ్లో సీఐ సునావత్ సాగర్ ఎస్సై బైరు గోపి సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరిమిత శబ్దంతో స్పీకర్లను మాత్రమే




వినియోగించాలని సూచించారు. ప్రధాన రహదారులు, ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలో డీజేలు, టపాసులు నిషేధించనున్నట్లు తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యవహారాలపై కఠిన చర్యలు తప్పవని సీఐ సునావత్ సాగర్ మరియు ఎస్సై బైరు గోపి హెచ్చరించారు.

## సంపాదకీయం

# యుద్ధ విరమణ దిశగా సాగని చర్చలు!!



రష్యా- ఉక్రెయిన్ మధ్య చాలా కాలంగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. యుద్ధ విరమణకు అనేక దఫాలుగా చర్చలు జరిగిన ఎ ఒక్కటీ కొలిక్కిరాలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గంట పాటు ఫోన్ ద్వారా సంభాషించారు. ఈ సంభాషణలో శాంతి చర్చకర్తలైన స్టీవ్ విట్కాఫ్ మరియు జారెడ్ కుష్నర్ రష్యా మరియు ఉక్రెయిన్‌లో చేసిన సందర్శన ఫలితాలను చర్చించారు. ట్రంప్ పుతిన్‌కు ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధానికి త్వరగా ముగింపు కావాలని కోరారు, ఇది అమెరికా-రష్యా సంబంధాలను పూర్తిగా పునరుద్ధరించడానికి సహాయపడుతుందని క్రెమ్లిన్ తెలిపింది. ఈ సందర్భంగా, పుతిన్ యూరోప్ పట్ల రష్యాకు దురాశలు లేవని ట్రంప్‌కు హామీ ఇచ్చారు. పుతిన్ విదేశీ వ్యవహారాల సలహాదారు యూరీ ఉషాకోవ్, పుతిన్ మరియు ట్రంప్ మధ్య జరిగిన ఈ గంటల సంభాషణ 'సంఘటితమైన మరియు చాలా స్పష్టమైనది' అని పేర్కొన్నారు. విట్కాఫ్ మరియు కుష్నర్ చేసిన సందర్శన ఫలితాలను మాస్కో సానుకూలంగా చూస్తుందని ఆయన చెప్పారు. 'డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని త్వరగా ముగించాలనే తలంపును స్పష్టంగా వ్యక్తం చేశాడు, ఇది అమెరికా మరియు రష్యా మధ్య సంబంధాలను పునరుద్ధరించడానికి అద్భుతమైన అవకాశాలను తెరవగలదు' అని ఉషాకోవ్ చెప్పారు. 'ఈ దృష్టిలో, ఇది వాణిజ్య మరియు ఆర్థిక సంబంధాలపై ప్రత్యేక ప్రభావం చూపుతుంది, రెండు దేశాలకు భారీ లాభాలను అందించగలదు. ట్రంప్ తన అధ్యక్షతలో ఒక ప్రగతి సాధించాలని ఆసక్తిగా ఉన్నాడు. ఈ దృష్టిని పుతిన్ మద్దతు ఇచ్చారు'. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం ముగించేందుకు ట్రంప్ మరియు పుతిన్ మధ్య జరిగిన ఈ సంభాషణలో యూరోపియన్ దేశాల పట్ల రష్యా యొక్క దురాశల గురించి చర్చ జరిగింది. 'యూరోప్ పట్ల మాకు ఏ దురాశలు లేవు' అని ఉషాకోవ్ చెప్పారు. ఈ కాల్‌పై వైట్ హౌస్ లేదా అమెరికా అధ్యక్షుడి నుండి వెంటనే స్పందన లేదు. అమెరికా శాంతి చర్చకర్తలు జారెడ్ కుష్నర్ మరియు స్టీవ్ విట్కాఫ్ మాస్కో మరియు కీవ్‌లో పుతిన్ మరియు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలొదిమిర్ జెలెన్స్కీతో వేర్వేరు చర్చలకు వెళ్లారు. ఈ సమావేశాలు యుద్ధాన్ని ముగించేందుకు ప్రధానమైన ప్రగతి సాధించలేకపోయాయి, మరియు రెండు దేశాలు శుక్రవారం జరిగిన శాంతి విరమణ తర్వాత తమ వాయు యుద్ధాన్ని కొనసాగించాయి. మంగళవారం స్థానిక అధికారులు తెలిపిన ప్రకారం, రష్యా కీవ్ నగరాన్ని డ్రోన్లు మరియు మిస్సైల్‌లతో బాంబు విసిరినప్పుడు రెండు వ్యక్తులు మరణించారు. మరోవైపు, ఉక్రెయిన్ దాడిలో క్రిమియాలో రెండు వ్యక్తులు మరణించారు. ఇటీవల నెలలుగా, రష్యా మరియు ఉక్రెయిన్ ఒకదానికొకటి నష్టపరిహారం చెల్లించేందుకు తమ వాయు యుద్ధాన్ని పెంచాయి. ఈ రోజు ముందుగా, రష్యా అధ్యక్షుడి ప్రాతినిధి దిమిత్రి పెస్కోవ్, 'రష్యాకు విజయానికి దగ్గరగా ఉన్నామని' చెప్పారు, 'విజయం చాలా దగ్గరగా ఉంది' అని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు అంతర్జాతీయ రాజకీయాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ , దౌత్య సంబంధాల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం కీలక ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య బంధం, అంతర్జాతీయ రవాణా ప్రాజెక్టులతో పాటు ముఖ్యంగా సుదీర్ఘంగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత ముగింపు పలకడమే లక్ష్యంగా ఈ భేటీ సాగనుందని రష్యా అధికారిక కార్యాలయం 'క్రెమ్లిన్' ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేశారు. 11న దిల్లీ వేదికగా భారత్ అధ్యక్షతన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఆ సమావేశానికి ముందే మోదీ - పుతిన్ ఒకరిని ఒకరు కలవబోతున్నారు. అనంతరం ఇరు దేశాల ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యుద్ధ పరిష్కారం కోసం భారత్ చూపిస్తున్న నిబద్ధతను, చొరవను రష్యా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని ఆయన వెల్లడించారు. అసలు తాము ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోలేదని, గతంలో మొదలైన ఈ వివాదానికి శాంతియుతంగా చుక్కాని పెట్టడానికే రష్యా ప్రయత్నిస్తోందని చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ , అమెరికా మధ్య మళ్లీ శాంతి చర్చలు ప్రారంభమవుతాయని తాము ఆశిస్తున్నామని, శాంతి పునరుద్ధరణ కోసం భారత్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ఆహ్వానించదగినవేనని కొనియాడారు. శాంతి ప్రక్రియ ముందుకు సాగాలంటే కేవలం తమ వైపు నుంచే కాకుండా ఉక్రెయిన్ నుంచి కూడా అంతే సుముఖత ఉండాలని రష్యా స్పష్టం చేసింది. కొన్ని ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌ను నిరంతరం రెచ్చగొడుతూ శాంతి చర్చలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నాయని పెస్కోవ్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆ విదేశీ కుట్రలు ఫలించకుండా తాము అడ్డుకుంటామని, శాంతి మార్గంలోనే పరిష్కారాన్ని అన్వేషిస్తామని పునరుద్ఘాటించారు. ఈ ఇరువురి భేటీలో నైనా రష్యా యుద్ధం ముగింపుకు స్వస్తి పలకాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇస్రో భవితపై నీలినీడలు?




దశాబ్దాలుగా భారత అంతరిక్ష రంగానికి దిక్సూచిగా నిలిచిన అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)పై తాజాగా తలెత్తిన వివాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇస్రోను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ అంశం ఒక్కసారిగా చర్చనీయాంశమైంది. సంస్థ ప్రైవేటీకరణకు ఎలాంటి ప్రతిపాదన లేదని ఇస్రో చైర్మన్ నారాయణన్ స్పష్టం చేసినప్పటికీ ఉద్యోగుల్లో నెలకొన్న సందేహాలకు పూర్తిగా తెరపడలేదు. ఇస్రోను ప్రైవేటీకరిస్తున్నారన్నదే కాదు.. ఇస్రో కార్యకలాపాల్లో ప్రైవేటు రంగం భాగస్వామ్యం క్రమంగా పెరుగుతోందన్నది కూడా ఆందోళన కలిగించే అంశమే. అంతరిక్ష రంగంలో సంస్కరణల అనంతరం ప్రైవేటు సంస్థలకు గతంలో ఎన్నడూ లేనంతగా అవకాశాలు లభిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష రంగం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారతదేశం కూడా వాణిజ్యపరమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడంలో తప్పు లేదు. అయితే ఆ ప్రక్రియలో ఇస్రో ప్రాధాన్యం, స్వతంత్ర ప్రతిపత్తి దెబ్బతినకుండా చూడటం అత్యంత కీలకం. ఇప్పటికే దేశంలో 400కుపైగా స్పేస్‌టెక్ స్టార్టప్‌లు ఏర్పడ్డాయి. స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్ వంటి సంస్థలు రాకెట్ల తయారీలో తమ సామర్థ్యాన్ని చాటుతున్నాయి. మొన్న జులైలో స్కైరూట్ రూపొందించిన విక్రమ్-1 ప్రయోగం భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇక బెలాట్రిక్స్ ఏరోస్పేస్, మానస్తు వంటి సంస్థలు కూడా ప్రొపల్షన్ సహా వివిధ అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పనిచేస్తున్నాయి. భారత్‌లో బలమైన ప్రైవేటు అంతరిక్ష పరిశ్రమకు బీజం పడిందనడానికి ఇవే ఉదాహరణలు. ఇక ఇస్రోకు ప్రైవేట్ పరిశ్రమలతో అనుబంధం కొత్తది కాదు. సంస్థకు అవసరమైన విడిభాగాలు, పరికరాలను ప్రైవేటు పరిశ్రమలు చాలాకాలంగా సరఫరా చేస్తున్నాయి. ఇప్పుడు ఆ పరిధి మరింత విస్తరిస్తోంది. ఇస్రో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమలకు బదిలీ చేయడం కూడా ఇందులో భాగమే. చిన్న ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్ఎస్ఎల్వి) తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు ఇస్రో బదిలీ చేయడం ఇందుకు ఉదాహరణ. ఇలాంటి సాంకేతిక బదిలీ ఒప్పందాలు వందకు చేరుకోవడం కూడా గమనార్హం. అయితే ఇక్కడే అసలు ప్రశ్న తలెత్తుతోంది. ఇస్రో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం ప్రైవేటు పరిశ్రమలకు బదిలీ చేయడం ద్వారా దేశానికి మేలు జరుగుతుందా? లేక భవిష్యత్తులో ఇస్రో తన సాంకేతిక సామర్థ్యాలను కోల్పోయే పరిస్థితి వస్తుందా?.. ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం అవసరం. ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 వరకు, మంగళ్‌యాన్ నుంచి ఆదిత్య-ఎల్1 వరకు ఎన్నో అద్భుత విజయాలను సాధించిన సంస్థ ఇస్రో. పరిమిత వనరులతో ప్రపంచంలోని ప్రముఖ అంతరిక్ష సంస్థల సరసన భారత్‌ను నిలబెట్టిన ఘనత ఈ సంస్థ సొంతం. అంతరిక్ష పరిశోధనతోపాటు దేశరక్షణ, వాతావరణ అంచనాలు, వ్యవసాయం, విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్ వంటి అనేక రంగాలకు ఇస్రో అందిస్తున్న సేవలు అపారమైనవి. అందువల్ల ఇస్రోను కేవలం రాకెట్లు తయారు చేసే సంస్థగా చూడటం పొరపాటు. అది దేశ శాస్త్రీయ, సాంకేతిక సామర్థ్యానికి ప్రతీక. ఆ సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో ఉద్యోగుల్లో ప్రైవేటీకరణ భయాలు నెలకొనడం మంచి పరిణామం కాదు. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల సంఖ్య, నైపుణ్యం కలిగిన మానవ వనరుల వలస వంటి అంశాలపై తలెత్తుతున్న సందేహాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ప్రైవేటీకరణ జరగదని ఇస్రో చైర్మన్ ఇచ్చిన హామీకి విధానపరమైన స్పష్టత కూడా తోడైతే ఉద్యోగుల ఆందోళనలకు తెరపడుతుంది. ఇస్రోలో ఏ కార్యకలాపాలు కొనసాగాలి? ప్రైవేటురంగానికి ఏ బాధ్యతలు అప్పగించాలి? కీలక సాంకేతిక పరిజ్ఞానంపై తుది నియంత్రణ ఎవరిది? భవిష్యత్తులో ఇస్రో మానవ వనరులను ఎలా బలోపేతం చేయాలి? వంటి అంశాలపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించాల్సిన సమయం ఇదే. ఇస్రో, ప్రైవేటు రంగం పరస్పర ప్రత్యర్థి సంస్థలు కాదు. ఒకటి పరిశోధనకు, జాతీయ ప్రయోజనాలకు వెన్నెముకగా ఉంటే.. మరొకటి ఆ సాంకేతికతను వాణిజ్యపరంగా విస్తరించే శక్తిగా నిలవాలి. రెండూ కలిసి పనిచేస్తే భారత అంతరిక్ష రంగం ప్రపంచంలో మరింత ఉన్నత స్థానానికి చేరుతుంది. అయితే ఆ ప్రయాణంలో ఇస్రో స్వతంత్రతపై నీలినీడలు కమ్ముకోకూడదు. అంతరిక్షంలో భారత పతాకం ఎగరడానికి ఇస్రో బలమే పునాది. ఆ పునాదిని మరింత పటిష్ఠం చేయడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలి.

# దళితులను వంచించిన దగాకోరు కాంగ్రెస్



ప్రపంచ స్థాయి మేధావిగా, న్యాయ కోవిదునిగా, రాజ్యాంగ నిర్మాతగా దేశం యావత్తు గౌరవించే బీఆర్ అంబేద్కర్ మహనీయునికి అడుగడుగునా అపచారం తలపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే. భారత తొలి ప్రధాని నెహ్రూ క్యాబినెట్‌లో తొలి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అంబేద్కర్ పట్ల ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న ఆదరణ చూసి, నెహ్రూ సహించలేకపోయారు. భారతీయ సమాజాన్ని లోతుగా అధ్యయనం చేసిన అనుభవంతో రాజ్యాంగ నిర్మాణ పరిజ్ఞానంతో అంబేద్కర్ రూపొందించిన హిందూ కోడ్ బిల్లును నెహ్రూ ఆమోదించలేదు. అందుకు నిరసనగా 1951 సెప్టెంబర్ 27న తన మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. కాంగ్రెస్ నుంచి వైదొలిగారు. ఇంతకూ అంబేద్కర్ రూపొందించిన బిల్లులో అభ్యంతరకర అంశాలేవీ లేవు. మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు, బహు భార్యత్వ నిషేధం, కులాంతర వివాహాల గుర్తింపు, ఓబీసీ కమిషన్ ఏర్పాటు వంటి సమాజ శ్రేయోదాయకమైన ప్రతిపాదనలు ఉన్నాయి. 1951 అక్టోబర్- 1952 ఫిబ్రవరి మధ్యకాలంలో జరిగిన భారత సార్వత్రిక తొలి ఎన్నికల్లో అంబేద్కర్ తాను స్థాపించిన షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఫెడరేషన్ పార్టీ అభ్యర్థిగా బాంబే నార్త్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. నెహ్రూ కూటనీతిని ప్రదర్శించి, అంబేద్కర్ అనుచరుడైన దళిత సామాజిక వర్గానికి చెందిన నారాయణ సరోబా కాజ్రోల్కర్‌ను రంగంలోకి దింపడమే కాకుండా, కాలికి బలపం కట్టుకొని ప్రచారం చేసి అంబేద్కర్‌ను ఓడించారు. ఆ ఎన్నికల్లో అంబేద్కర్‌కు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలుపబోమని తొలుత ప్రకటించిన కాంగ్రెస్ మాటతప్పి మోసం చేసింది. 1954లో మహారాష్ట్రలోని బండారా లోక్‌సభ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరిగినప్పుడు సైతం అంబేద్కర్‌కు పోటీగా కాంగ్రెస్ తమ అభ్యర్థి బోర్కర్‌ను రంగంలోకి దింపి అధికార బలంతో ఓడించగలిగింది. 1936 నుంచి 1986లో దివంగతులయ్యేంత వరకు 50 ఏండ్లపాటు అప్రతిహతంగా పార్లమెంటుకు ఎన్నికవుతూ వచ్చిన జగ్జీవన్ రామ్‌కు కూడా సొంత కాంగ్రెస్‌లో అవమానాలు తప్పలేదు. 1971లో జరిగిన యుద్ధంలో భారత్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయి తూర్పు పాకిస్థాన్ ప్రాంతాన్ని కోల్పోవడం అదే బంగ్లాదేశ్‌గా ఏర్పడడంలో ఇందిరాగాంధీ పాత్ర ఎంత ఉన్నదో నాటి రక్షణ మంత్రిగా జగ్జీవన్‌రామ్ పాత్ర అంతే ఉన్నది. కానీ ఆ కీర్తిని ఇందిరాగాంధీ సొంతం చేసుకున్నారు. 1975లో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చినప్పుడు ఆమె స్థానంలో ప్రధానిగా సీనియర్ మంత్రి జగ్జీవన్‌రామ్ బాధ్యతలు చేపట్టాల్సింది. కానీ ఇందిరాగాంధీ తన పదవిని వదులుకోలేదు సరి కదా, జగ్జీవన్‌రామ్ చుట్టూ పొగ పెట్టి పార్టీ నుంచి వెళ్లిపోయేదాకా వెంటపడ్డారు. అంతదాకా ఎందుకు..? ఆంధ్రప్రదేశ్ చరిత్రలో దళితనేత దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ చేతిలో తీవ్ర వంచనకు గురై ముఖ్యమంత్రి పదవిని నిలుపుకోలేకపోయారు. సమైక్య రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి కాగా, మలి ముఖ్యమంత్రిగా సంజీవయ్య 38 ఏండ్ల ప్రాయంలోనే 1960లో ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటికే రాజాజీ, టంగుటూరి ప్రకాశం, బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గాల్లో పనిచేసిన అనుభవమున్న సంజీవయ్య ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు. 27% బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, పేదలకు ఆరు లక్షల ఎకరాల భూమి పంపిణీ, వృద్ధాప్య పెన్షన్లు వంటి విప్లవాత్మక సంస్కరణలకు రూపకల్పన చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం సొంత పార్టీకి చెందిన ఒక బలమైన సామాజికవర్గం నేతల నుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. సంజీవయ్య నాయకత్వంలో కాంగ్రెస్ 1962 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. కానీ సంజీవయ్యకు మళ్లీ ముఖ్యమంత్రి పదవి దక్కలేదు. సంజీవరెడ్డి ఎగరేసుకుపోయారు. ఆ తర్వాత 40 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో డజన్‌కు పైగా ముఖ్యమంత్రులు కొలువు తీరారు. వారిలో దళిత ముఖ్యమంత్రి ఎవరూ లేరు. దేశ రాజకీయ చరిత్రలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల జాబితా వందల్లో ఉంటుంది. కానీ కేవలం ఐదుగురు మాత్రమే కాంగ్రెస్ దళిత ముఖ్యమంత్రులంటే ఆశ్చర్యం కలుగకమానదు. కాంగ్రెస్‌కు చెందిన భోలా పాశ్వాన్ బీహార్ తొలి దళిత ముఖ్యమంత్రిగా కేవలం నాలుగు నెలలు, జగన్నాథ్ పహాడియా రాజస్థాన్ తొలి దళిత ముఖ్యమంత్రిగా 13 నెలలు, సుశీల్ కుమార్ షిండే మహారాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా 22 నెలలు, చరణ్‌జీత్‌సింగ్ చన్నీ పంజాబ్ ముఖ్యమంత్రిగా ఆరు నెలలు మాత్రమే పరిపాలించారు. సంజీవయ్యలాగే ఈ నలుగురు ముఖ్యమంత్రులెవరూ పూర్తి కాలం పాలించలేదు. కాంగ్రెస్ పాలించనీయలేదు. సమైక్య రాష్ట్రంలో 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పటికే లోక్‌సభ సభ్యుడిగా జాతీయస్థాయి పార్టీ వ్యవహారాల పర్యవేక్షకుడిగా ప్రధాని రాజీవ్‌గాంధీకి అత్యంత సన్నిహితుడిగా మెలిగిన దళిత నేత మల్లు అనంతరాములు అప్పుడు ముఖ్యమంత్రి అవుతారని అందరూ భావించారు. కానీ అది జరుగలేదు. ఆయన సోదరుడు కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్న మల్లు భట్టివిక్రమార్క తొలుత శాసనమండలికి అనంతరం వరుసగా నాలుగు సార్లు అసెంబ్లీకి ఎన్నికైన ఓటమి ఎరుగని నేత. కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి అవుతారని అందరూ భావించారు. కానీ రేవంత్‌రెడ్డి ఇలా వచ్చి అలా పదవిని చేజిక్కించుకున్నారు. దళితుల పట్ల కాంగ్రెస్ మార్క్ కపట రాజకీయాలు ఒకటా రెండా ఇలా ఎన్నని చెప్పగలం?

# ఈ20కి మించి..! పెట్రోల్‌లో ఇథనాల్

### మిశ్రమానికి కేంద్రం సన్నాహాలు




న్యూఢిల్లీ

ప్రస్తుతం అమలులో ఉన్న ఈ20 స్థాయికి మించి పెట్రోల్‌లో ఇథనాల్ కలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందుకు ఫ్లెక్సీ ఫ్యూయల్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుందని ప్రధానమంత్రి సలహాదారు తరుణ్ కపూర్ తెలిపారు. 'ది ఇండియా షుగర్ అండ్ బయో ఎనర్జీ కాన్ఫరెన్స్ - 2026'లో వర్చువల్‌గా ప్రసంగించిన కపూర్ ఇప్పటివరకూ ఈ20 కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదన్నారు. త్వరలో ఫ్లెక్సీ- ఫ్యూయల్ వాహనాలను మార్కెట్లోకి తీసుకురావడానికి పలు ఆటోమొబైల్ కంపెనీలు ప్రణాళికలు ప్రకటించాయని చెప్పారు. ఇప్పుడు ఫ్లెక్సీ ఫ్యూయల్ వాహనాల వైపు వెళ్లడం, ఈ20 కంటే ఎక్కువ శాతంలో ఇథనాల్‌ను కలిపేందుకు అనుమతించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని కపూర్ తెలిపారు.

# ఎస్ఐఆర్ లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – 2026లో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలు నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను వేగవంతం చేసి నిర్ణీత గడువుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని టేకుమట్ల గ్రామంలో తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావు లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసిల్దార్ తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. అనంతరం వేలాల గ్రామంలో ఇసుక రీచ్ నుండి ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు బుకింగ్ ప్రకారం నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన సదస్సు





**హైదరాబాద్, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** వంశ పారంపర్యంగా వచ్చే జన్యు పరమైన రక్త సంబంధిత వ్యాధులైన తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన సదస్సు మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో కలెక్టరేట్, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ(టీఎస్‌సీఎస్) సంయుక్తంగా నిర్వహించినట్లు టీఎస్‌సీఎస్ చీఫ్ మెడికల్ రీసెర్చ్ ఆఫీసర్, సెక్రటరీ డా.సుమన్ జైన్, వైస్ ప్రెసిడెంట్ రత్నావళి బుధవారం నగరంలోని వారి కార్యాలయంలో తెలిపారు. వారు మాట్లాడుతూ ముందస్తు స్క్రీనింగ్, వ్యాధి నిర్ధారణ, నివారణ, సకాలంలో చికిత్సపై సీనియర్ రీసెర్చ్ సైంటిస్ట్ డా.పద్మ అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే అక్టోబర్ 23–25 తేదీల్లో హెచ్ఐసీసీ నోవాటెల్‌లో జరగనున్న అంతర్జాతీయ గన్సిడ్ కాంగ్రెస్ కు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శంకర్ తోపాటు వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఎల్‌టీలు, ఎంపీహెచ్ సిబ్బంది, ఏఎన్ఎంలతో కలిపి సుమారు 200 మంది పాల్గొన్నారని తెలిపారు.

# శ్రీకృష్ణ ప్రతిమను దర్శించుకున్న నాయకులు



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా:** సెప్టెంబర్ 09 వార్త సంధ్య: భూత్పూర్ మండలం, అన్నా సాగర్ లో త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య పాదపద్మములకు శతకోటి వందనములు చెపుతూ.. మద్దిగట్ల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు 6వరోజు భూత్పూర్ మండలం, అన్నా సాగర్ గ్రామం,దేవాది దేవుడైన శ్రీకృష్ణ భగవాన్ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు, మరియు నిర్వాహకులు , గ్రామ సర్పంచ్ ఆల శ్రీకాంత్ రెడ్డి రమేష్ శివకుమార్ శ్రీను నవీన్ బాబు గోపాలు రాకేష్ చింటు రావడం జరిగింది.

# ఎస్టిపిపిలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు ఘనంగా జయంతి



**వార్త సంధ్య: జైపూర్, సెప్టెంబర్ 09** జైపూర్ మండలంలోని ఎస్టిపిపిలో ప్రజాకవి పద్మా విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతినీ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి జిఎం. సూర్యనారాయణ రాజు హాజరయ్యారు.ముందుగా అధికారులు, ఉద్యోగులు కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం.సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ మన తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని మనం "తెలంగాణ భాషా దినోత్సవం"గా జరుపుకోవడం ఎంతో గర్వించదగినదని అన్నారు. "పుట్టుక నీది, చావు నీది... బతుకంతా దేశానిది" అని చాటిచెప్పడమే కాకుండా, తన బతుకంతా తెలంగాణ కోసం ధారపోసిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఇక్కడి ప్రజల హక్కుల కోసం ఆయన తన కలం ఎత్తారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఆయన స్పందించేవారు. అందుకే ఆయనను "ప్రజాకవి" అని పిలుచుకుంటారు. వారి మరణానంతరం పార్థివ దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీ కి అందజేసారన్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తును, తెలంగాణ రచయితల సంఘంను స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకరు. భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్, కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ ను పొందారు. వారు తెలంగాణా సమజానికి చేసిన సేవలు మరువలేనివని, వారి సేవలను గుర్తించి వరంగల్ లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజి పేరు పెట్టబడిందన్నారు. నేటి తరానికి కాళోజీ జీవితం ఒక గొప్ప నిఘంటువు. ఆయన చూపిన సత్యం, ధైర్యం, మాతృభాషాభిమానం అనే మార్గాల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఫైనాన్స్) ఈ. భీభత్స, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా, ఎజిఎం (పిసిఎస్) వివి సుధాకర్ రెడ్డి, ఎజిఎం(ఎఫ్జీడి) పి. మహేందర్, చీఫ్ (ఓఎం) కే. శివప్రసాద్, డిజీఎం (సివిల్) రాము, పర్సనల్ విభాగాధిపతి ఎస్వి. రాజేశ్వర్ రావు, ఎస్వో టు ఈడి. వెంకటయ్య, ఎస్వో టు జీఎం. శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులానికి కొత్తగొల్ల క్రిష్ణ ఎల్ఈడి లైట్స్ అందజేత

**-అభినందించిన ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి**



**పఠాన్ చెరు, చిన్న కంజర్ల, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్ల గ్రామంలోగల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాలకు పెద్ద కంజర్ల గ్రామానికి చెందిన కొత్త గొల్ల క్రిష్ణ, గురుకుల పాఠశాల, అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా పాఠశాలకు ఎల్ ఈడిలైట్లను ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి ఆధ్వర్యంలో లైట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారికి ఆర్సిఓ రాజేశం, మరియు పాఠశాల సిబ్బంది. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ అనిల్ కుమార్,డిప్యూటీ వార్డెన్ రాజస్వామి, ఉపాధ్యాయులు ఏసురత్నం, దేవులపల్లి రమేశ్,పాఠశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణామం డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు



**మంథని, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** వికలాంగులకు మానసిక స్థైరాన్ని కార్యక్రమాలు చేపట్టాలని వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మేడగోని రాజమౌళి గౌడ్ అన్నారు. బుధవారం ప్రణామం డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులకు, వితంతులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు వారు తెలిపారు. వికలాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిపై వారిలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రణామ్ డే కేర్ సెంటర్ సూపరిండెంట్ ఖాజా మొయినుద్దీన్, దత్త గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి





**-కలెక్టర్ కోయశ్రీ హర్ష,**

**వార్త సంధ్య: మంథని, సెప్టెంబర్ 09** మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల, భట్టుపల్లి ఎంపీపీఎస్ అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్ ఎంపీపీఎస్ మల్లారం ఎంపీపీఎస్, ఆరెంద జెడ్పీహెచ్‌ఎస్, స్వర్ణ పల్లి ఎంపీపీఎస్ పాఠశాలలను కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసనపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంథని మండలం ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా నైపుణ్యాలు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు. విద్యార్థుల హాజరుపై నిరంతర పర్యవేక్షణ ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్నట్లయితే సంబంధిత తల్లి, దండ్రులతో నిరంతరం సంప్రదించి, కారణాలను తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పాఠశాలలో నెలకోసారి తల్లి, దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులకు వివరించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎంపిఓ షబ్బీర్ పాషా ఏఈ పిఆర్ జగదీశ్ సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

వార్త సంధ్య

# షాద్‌నగర్ లో ఉద్యోగ సంఘాల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సరిత, ఏఓ జ్యోతి, డీటీలు బాలవర్ధన్, మధు, సీనియర్ అసిస్టెంట్లు చంద్ర మోహన్, స్వర్ణకుమారి, ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు ప్రవలిక, శోభతో పాటు ఉపాధ్యాయులు తిరుమలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రధాన డిమాండ్లలో 2వ పీఆర్సీని వెంటనే అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయడం, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించడం, ఓపీఎస్‌ను పునరుద్ధరించడం, ఉద్యోగులు, పెన్షనర్లకు క్యాష్‌లెస్ ఈహెచ్‌ఎస్‌ను అమలు చేయడం, జీవో 317 ద్వారా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం ఉన్నాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 10న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న మహా ధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సియంఆర్‌ఎఫ్ చెక్కులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** నందిగామ మండలం మొదల్లగూడ గ్రామపంచాయతీలోని పరకల ఇందిరమ్మకు, పెద్దకుర్వ అమృతమ్మ, పయ్యావుల నవీన్ లకు మరియు శ్రీనివాసులగూడ లత తదితరులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు, శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ క్రిష్ణయ్య, మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్, శ్రీనివాసులగూడ మాజీ సర్పంచ్ చంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, మొదల్లగూడ ఉపసర్పంచ్ విక్రం రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మొయినోదిన్, రామచంద్రయ్య, కోరె రాజు, షఫీ రమేష్ గౌడ్, జంగయ్య, నర్సిములు, ఆంజనేయులు గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, మురళి, శ్రీధర్ గౌడ్, దయాకర్ రెడ్డి, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

**- తెలంగాణ భాషా యాసకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు కాళోజి**




**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** తెలంగాణ ప్రముఖ కవి, ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్‌లోని తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ,, తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన రచనలు, కవితల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణరావు అని కొనియాడారు. తెలంగాణ మాండలికానికి, ప్రజల భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కాళోజి నారాయణరావు కర్ణాటకలో జన్మించినప్పటికీ తెలంగాణపై అపారమైన మక్కువతో ఈ ప్రాంత ప్రజల సమస్యలపై స్పందిస్తూ, తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం పంది వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,, కాళోజి నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ కవి జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాళోజి కవితలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ఉద్యమానికి ఆయన సాహిత్యం ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, మేకల వెంకటేష్, రవి గౌడ్, సునీల్ రెడ్డి, సింధం విటలయ్య, అద్దెట్ల రాజు, అల్లాడ శేఖర్, కుడుముల మల్లేష్, పినపాక ప్రబాకర్, సునీల్ రెడ్డి, సుదాకర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి గుడ్‌బై చెప్పిన యువ నేత పసుపుల ప్రశాంత్

## బీజేపీ సిద్ధాంతాలకు.. నేను పనిచేసిన సిద్ధాంతాలకు పొంతన లేదు



**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** బీజేపీలో చేరడం తన రాజకీయ జీవితంలో తాను చేసిన చారిత్రాత్మక తప్పిదమని, ఇకపై బీజేపీ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని పసుపుల ప్రశాంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను వాస్తవానికి ఏ సిద్ధాంతాలను నమ్మి, వాటి కోసం పనిచేశానో, ఆ సిద్ధాంతాలకు బీజేపీ సిద్ధాంతాలకు పొంతన లేదని అన్నారు. రాజకీయ పరిస్థితుల కారణంగా తాను ఒక సమయంలో ఒంటరిగా మిగిలిపోయానని, అదే సమయంలో అందే బాబన్న తనను బీజేపీలోకి తీసుకురావడంతో, ఆ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో అర్థం కాక బీజేపీలో చేరానని తెలిపారు. "నేను తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పుడు నేను సమర్థించుకోలేకపోతున్నాను. పార్టీలో చేరిన తర్వాత అక్కడి రాజకీయ వాతావరణంలో నేను ఇమడలేకపోయాను. నన్ను నమ్మి నాతో కలిసి నడిచిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా క్షమాపణ కోరుతున్నాను" అని పసుపుల ప్రశాంత్ అన్నారు.
అయితే అందే బాబన్నపై తాను ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని, ఆయనంటే తనకు వ్యక్తిగతంగా ఎంతో గౌరవం ఉందని స్పష్టం చేశారు. "బాబన్నా.. నన్ను పార్టీలోకి తీసుకొచ్చినందుకు థాంక్ యూ. మీపై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి వ్యతిరేకత లేదు. మీంటే నాకు గౌరవం ఉంది. కానీ రాజకీయంగా బీజేపీలో కొనసాగడం మాత్రం నా వల్ల కావడం లేదు" అని పేర్కొన్నారు. తనను పార్టీలోకి తీసుకొచ్చి నమ్మించి మోసం చేశారనే భావన తనలో ఉందని, ఈ అనుభవం తనను తీవ్రంగా బాధించిందని తెలిపారు. అయితే ఈ విషయాన్ని వ్యక్తిగత వివాదంగా మార్చడం తనకు ఇష్టం లేదన్నారు. రాజకీయాల్లో కొన్ని నిర్ణయాలు మనం తీసుకుంటాం.. కొన్ని నిర్ణయాలు మన జీవితానికి పాఠాలుగా మారతాయి. బీజేపీలో చేరడం కూడా నాకు అలాంటి ఒక పాఠమే. తప్పు జరిగిందని అంగీకరించడానికి నేను వెనుకాడను. నా నిర్ణయం వల్ల ఎవరైనా బాధపడి ఉంటే నన్ను క్షమించాలి" అని పసుపుల ప్రశాంత్ అన్నారు. ఈ రోజు నుంచే బీజేపీకి దూరం"ఈ రోజు నుండి నాకు బీజేపీ పార్టీతో ఎలాంటి సంబంధం లేదు. ఇకపై నా రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగాలనే నిర్ణయాన్ని ఆలోచించి తీసుకుంటాను. నన్ను నమ్మిన ప్రజలు, నా వెంట నిలిచిన మిత్రులు, కార్యకర్తలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని పసుపుల ప్రశాంత్ స్పష్టం చేశారు. చివరగా.. గతంలో తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ, తనను అభిమానించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, తన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగితే తనను మనస్ఫూర్తిగా క్షమించాలని పసుపుల ప్రశాంత్ కోరారు.

# 'వెలిగొండ' ఫీడర్ కెనాల్‌లో 'గల్లంతైన' వ్యక్తి కోసం ముమ్మరంగా 'గాలింపు' చర్యలు





**-ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టిన మార్కాపురం పోలీసులు**

**మార్కాపురం, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** ఈ నెల 5వ తేదీన వెలిగొండ ఫీడర్ కెనాల్ వద్ద నీటిని చూసేందుకు వెళ్లిన దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రాజ్‌కుమార్ (23), పుప్పాల వినయ్‌కుమార్ (23) ప్రమాదవశాత్తు కాలువలోకి జారిపడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు.

**ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు..**

మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను తో పాటు మనుషులు వెళ్లి గాలించడానికి వీలులేని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు

**లభ్యమైన పుప్పాల వినయ్‌కుమార్ మృతదేహం**



ఈ నెల 6వ తేదీ ఉదయం నుంచి వెలిగొండ ఫీడర్ కెనాల్‌తో పాటు నల్లమల్ల సాగర్‌లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, 7వ తేదీ సాయంత్రం పుప్పాల వినయ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

**మరో వ్యక్తి పుప్పాల రాజ్‌కుమార్ ఆచూకీ కోసంముమ్మరంగా గాలింపు చర్యలు**

మరో వ్యక్తి పుప్పాల రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రస్తుతం 15 మంది ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, నాలుగు డ్రోన్ల సహాయంతో నల్లమల్లసాగర్ పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అదనంగా, మరో 15 మంది సభ్యులతో కూడిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం ఈరోజు అక్కడికి చేరుకుని గాలింపు, సహాయక చర్యల్లో పాల్గొననుంది.
నల్లమల్లసాగర్‌లోకి ఇటీవల కొత్తగా నీరు చేరడంతో, గతంలో చెట్లు, ముళ్లకంచెలు, దట్టమైన ముళ్ల పొదలు ఉన్న ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు క్లిష్టంగా మారినప్పటికీ, ఎస్‌డీఆర్‌ఎఫ్ మరియు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రాజ్‌కుమార్ ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను నిరంతరాయంగా కొనసాగిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

**పిల్లలు, యువత నీటి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త వహించాలి**

ప్రజలు కాలువ, సాగర్ పరిసర ప్రాంతాలకు అనవసరంగా వెళ్లవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటిలోకి దిగడం లేదా సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. పిల్లలు, యువత నీటి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

# షాద్‌నగర్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్

**పెండింగ్ దర్యాప్తులు, కీలక కేసులపై సమీక్ష..**
**సకాలంలో దర్యాప్తులు పూర్తి చేయాలని ఆదేశం**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ బుధవారం షాద్‌నగర్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసి నేరాలు, దర్యాప్తులు, కోర్టు వ్యవహారాలు, పరిపాలనా రికార్డులను సమగ్రంగా సమీక్షించారు. తనిఖీలో భాగంగా కార్యాలయ రికార్డులతో పాటు గ్రేవ్ (UI) కేసులు, ఎస్సీ/ఎస్టీ కేసులు, పెండింగ్ దర్యాప్తులు, మహిళలు మరియు పిల్లలపై నేరాలకు సంబంధించిన కేసులు, కోర్టు వ్యవహారాలు, ప్రివెంటివ్ పోలీసింగ్ రికార్డులను కమిషనర్ పరిశీలించారు. పెండింగ్ దర్యాప్తుల పురోగతి, ముఖ్యమైన కేసుల స్థితిగతులను సమీక్షించిన డా. తరుణ్ జోషి.. కేసుల దర్యాప్తును నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కోర్టు కేసులపై సమర్థవంతమైన ఫాలోఅప్ కొనసాగించాలని సూచించారు. మహిళలు, పిల్లలు, ఇతర సున్నితమైన కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రివెంటివ్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. పెండింగ్ కేసులను క్రమబద్ధంగా పర్యవేక్షిస్తూ అనవసర జాప్యం లేకుండా దర్యాప్తులను తార్కిక ముగింపుకు తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శ్రీమతి చ. సిరిష, షాద్‌నగర్ ఏసీపీ శ్రీ ఎస్. లక్ష్మీనారాయణతో పాటు ఏసీపీ కార్యాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికా సబ్‌మెరైన్‌ను స్వాధీనం చేసుకున్న ఇరాన్.



**టెహ్రాన్: సెప్టెంబర్ 09 వార్త సంధ్య:**
అమెరికా మిలిటరీకి చెందిన అత్యాధునిక, స్మార్ట్, మానవరహిత జలాంతర్గామి ని స్వాధీనం చేసుకున్నట్లు ఇరానీ నేవీ ప్రకటించింది. హర్మూజ్ జలసంధి ఎంట్రెన్స్‌లో ఆ సబ్‌మెరైన్‌ను పట్టుకున్నట్లు చెప్పింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కు చెందిన అధికారిక వార్తా సంస్థ సెఫా న్యూస్ ఈ అంశంపై ప్రకటన జారీ చేసింది. మానవరహిత అండర్‌వాటర్ వెహికల్ డైవ్ ఎల్‌డీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పింది. చాలా సంక్లిష్టమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఆ సబ్‌మెరైన్‌ను చేజిక్కించుకున్నట్లు ఐఆర్జీసీ వెల్లడించింది. సబ్‌మెర్సిబుల్ వెహికల్‌లో ప్రపంచంలోనే అత్యాధునిక సబ్‌సర్ఫేస్ వెహికల్ టెక్నాలజీ ఉన్నట్లు ఇరాన్ పేర్కొన్నది. ఆ జలాంతర్గామికి చెందిన వీడియోను కూడా ఇరాన్ రిలీజ్ చేసింది. హర్మూజ్ జలసంధి సమీపంలో ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూడా తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కూల్చివేసినట్లు ఐఆర్జీసీ ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నది. అయితే అమెరికా మిలిటరీ తాజాగా ఓ ప్రకటన చేసింది. తమకు చెందిన అండర్‌వాటర్ డ్రోన్ ఒకటి విఫలమైనట్లు పేర్కొన్నది. సముద్ర జలాల్లో సర్వే చేస్తున్న సమయంలో ఆ సబ్‌మెరైన్ మాల్‌ఫంక్షన్ అయినట్లు తెలిపింది. ఆ డివైస్‌లో డిఫెక్ట్ ఉందని, అది అత్యాధునిక సున్నిత సమాచారాన్ని సేకరించలేకపోతున్నదని, సోనార్ లేదా రేడార్ డేటా ఆ డివైస్‌కు చిక్కడం లేదని అమెరికా మిలిటరీ పేర్కొన్నది. హర్మూజ్ జలసంధిలో సీమైన్లను ఇరాన్ అమర్చిన నేపథ్యంలో .. వివాదాస్పద జల ప్రాంతాల్లో అమెరికా తన అండర్‌వాటర్ వెహికల్స్‌తో మానిటరింగ్ చేస్తున్నది. డైవ్-ఎల్‌డీ సబ్‌మెరైన్ బేస్‌కు చేరుకోకుండానే కనీసం 10 రోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టగలదు. సుమారు 6వేల మీటర్ల లోతుకు అది డైవ్ చేయగలదు. డైవ్-ఎల్‌డీ ఖరీదు సుమారు 2.5 మిలియన్ల డాలర్లు ఉంటుంది.

# 5 రాష్ట్రాల్లో ఎన్నికల వేళ... బీజేపీకి రూ.1,473 కోట్లు!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ తన కేంద్ర ప్రధాన కార్యాలయంలోనే దాదాపు రూ.1,473 కోట్ల నిధులను పొందింది. ఇది కాంగ్రెస్ పార్టీ తన కేంద్ర, రాష్ట్ర విభాగాల వ్యాప్తంగా





పొందిన రూ.207 కోట్ల కన్నా ఏడు రెట్లకు పైగా అధికమని ఎన్నికల కమిషన్ వద్ద దాఖలు చేసిన వ్యయ నివేదికలు వెల్లడించాయి. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాలకు సంబంధించిన సమగ్ర వ్యయ నివేదికను ఇదివరకే సమర్పించిన కాంగ్రెస్ పార్టీ మార్చి 15 నుంచి మే 6 వరకు సాగిన ఎన్నికల కాలంలో రూ. 207.17 కోట్ల నికర ఆదాయాన్ని, రూ.248.56 కోట్ల వ్యయాన్ని నమోదు చేసింది. దీనికి భిన్నంగా ఎన్నికల సంఘం బహిర్గతం చేసిన వ్యయ వివరాల ప్రకారం అదే కాలంలో బీజేపీకి కేవలం దాని కేంద్ర కార్యాలయంలోనే రూ.1,472.8 కోట్ల ఆదాయం సమకూరింది. కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు సంబంధించిన పార్టీ వ్యయ నివేదికలు ఇంకా బహిర్గతం కాలేదు. అంటే పార్టీ సమగ్ర ఆదాయం(స్వీకరించిన నిధులు) ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియ ముగిసే సమయానికి బీజేపీ తన కేంద్ర కార్యాలయంలో ప్రారంభంలో ఉన్న దాని కంటే గణనీయంగా ఎక్కువ నిధులను కలిగి ఉంది. మార్చి 15 నాటికి రూ.6,722.6 కోట్లుగా ఉన్న ఆ పార్టీ నిధుల నిల్వ మే 6 నాటికి రూ.7,627.2 కోట్లకు పెరిగింది. అంటే ఎన్నికల కాలంలో ఈ నిల్వ రూ.904.6 కోట్లు పెరిగింది. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరిలో బీజేపీ సుమారు రూ.1,597.7 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో సుమారు రూ.130.4 కోట్లు పార్టీ సాధారణ ప్రచారం కోసం, మిగిలిన మొత్తం అభ్యర్థులు, సంబంధిత ఖర్చుల కోసం వినియోగించింది.

# భారతరత్న సీఎన్ఆర్ రావుకు 'సర్' నోటీస్

### పేరులో తప్పును సవరించుకోవాలంటూ ఆదేశం

**బెంగళూరు, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:** ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న అవార్డు గ్రహీత సీఎన్ఆర్ రావుకు కర్ణాటకలో 'సర్' అధికారులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన



సర్ ప్రక్రియలో ఆయన పేరులో తేడా ఉందని నోటీసులో పేర్కొన్నారు. దీనిని సవరించుకోవడానికి బెంగళూరు మల్లేశ్వరానికి రావాలంటూ 92 ఏండ్ల శాస్త్రవేత్తను ఆదేశించారు. 2002 ఓటరు జాబితాలో ఆయన పేరు ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు అని ఉండగా కొత్త రికార్డులలో కూడా ఆయన పేరు ప్రొఫెసర్ సీఎన్ఆర్ రావు అని ఉన్నప్పటికీ ప్రొఫెసర్ స్పెల్లింగ్‌లో ఒక ఎఫ్ అక్షరం అదనంగా ఉందని పేర్కొంది. దీనిపై రావు కార్యాలయం వివరణ ఇస్తూ సర్‌కు సంబంధించి తమకు ఎలాంటి నోటీసు అందలేదని తెలిపింది. ఆన్‌లైన్‌లో నోటీస్ జారీ అయిన సంగతి తమకు తెలియదని పేర్కొంది. కాగా, సర్ ప్రక్రియ పేరుతో రాహుల్ ద్రావిడ్, ప్రకాశ్ రాజ్, రామ్ జెఠ్మలానీ, రాఘవ్ చద్దా లాంటి ప్రముఖుల పేర్లను ఓటరు జాబితాలోంచి తొలగించడం ఇప్పటికే వివాదాస్పదమైంది.

# నేను పరారీలో లేను.. అందుకే భారత్‌కు రాలేకపోతున్నా..!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:**
తనను పరారీలో ఉన్న వ్యక్తిగా పిలువడంపై ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా మండిపడ్డారు. తాను కావాలనే బ్రిటన్‌లో ఉండిపోలేదని స్పష్టంచేశారు. బ్రిటన్ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రస్తుతం తనకు చట్టపరమైన అనుమతి లేదని అన్నారు. 1992 నుంచి బ్రిటన్‌లో శాశ్వత నివాస హక్కుతో ఉంటున్నానని మాల్యా చెప్పారు. భారత్‌కు రావాలన్నా ప్రస్తుత పరిస్థితుల్లో తాను దేశం విడిచి వెళ్లలేనని 'ఎక్స్'లో పేర్కొన్నారు. తన విషయంలో భారత ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. కాగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల వ్యవహారంలో మాల్యా చాలాకాలంగా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్నారు. కింగ్‌ఫిషర్ భారీ నష్టాల్లో కూరుకుపోయి బ్యాంకుల రుణాలు చెల్లించలేకపోయిన సమయంలో 2016 మార్చిలో ఆయన భారత్ నుంచి బ్రిటన్‌కు వెళ్లారు. బ్యాంకుల కన్సార్టియంకు దాదాపు రూ.9,000 కోట్ల బకాయిలు ఉన్నట్లు కేసులు



నమోదయ్యాయి. 2019లో ముంబై ప్రత్యేక కోర్టు ఆయనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. మాల్యాను భారత్‌కు తీసుకొచ్చేందుకు 2017లో కేంద్ర ప్రభుత్వం బ్రిటన్ సర్కారు అనుమతి కోరింది. అదే ఏడాది లండన్‌లో ఆయన అరెస్టయ్యారు. తర్వాత బెయిల్ లభించినా బ్రిటన్ విడిచి వెళ్లకూడదన్న షరతు విధించారు. భారత్‌కు అప్పగించాలన్న దిగువ కోర్టు నిర్ణయాన్ని మాల్యా హైకోర్టులో సవాల్ చేశారు. అక్కడా చుక్కెదురైంది. బ్రిటన్ సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కూడా లభించలేదు. అయినా ఆయన భారత్‌కు తిరిగి రాలేదు. అప్పగింతకు అడ్డుగా మరో గోప్యమైన న్యాయపరమైన అంశం ఉందని భారత ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదే సమయంలో తనను బ్రిటన్ నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని మాల్యా చెబుతున్నారు. ఇటీవల బాంబే హైకోర్టులోనూ ఇదే విషయాన్ని ఆయన తరఫు న్యాయవాదులు వెల్లడించారు. భారత్‌కు ఎప్పుడు వస్తారో చెప్పాలని కోర్టు కోరగా.. బ్రిటన్ కోర్టుల ఆంక్షల వల్ల ఇంగ్లండ్, వేల్స్ నుంచి బయటకు వెళ్లలేమని తెలిపారు. మాల్యా పాస్‌పోర్టు కూడా రద్దయిందని చెప్పారు. కింగ్‌ఫిషర్ రుణాల విషయంలో బ్యాంకులు అసలు బకాయిల కంటే ఎక్కువ మొత్తాన్ని ఇప్పటికే రికవరీ చేశాయని మాల్యా తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు.

# బంగ్లాదేశ్ సైనిక విన్యాసాల్లో పేలిన చైనా తయారీ ట్యాంక్..

### ఇద్దరు సైనికులు మృతి

**ఢాకా: సెప్టెంబర్ 09 వార్త సంధ్య:**
బంగ్లాదేశ్‌లో సైనిక విన్యాసాల సందర్భంగా ఆ దేశ ఆర్మీ వినియోగిస్తున్న చైనా తయారీ ట్యాంక్ పేలింది. ఈ సంఘటనలో ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మరణించారు. మరో సీనియర్ ఆర్మీ అధికారి గాయపడ్డారు. ఆయనను మిలిటరీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. బుధవారం చట్టోగ్రామ్‌లోని హథజారి ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో బంగ్లాదేశ్ ఆర్మీ సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సందర్భంగా చైనాకు చెందిన టైప్ 59 ట్యాంక్ నుంచి ఫైరింగ్ చేశారు. అయితే ఈ సంఘటనలో ఆ



యుద్ధ ట్యాంక్ పేలిపోయింది. అందులో ఉన్న ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మరణించారు. మరో ఆర్మీ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఆ అధికారిని మెరుగైన చికిత్స కోసం ఢాకాలోని కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌కు హెలికాప్టర్‌లో తరలించారు. కాగా, చైనా తయారీ టైప్ 59 (టీ-59) రకానికి చెందిన ట్యాంకర్లను బంగ్లాదేశ్ ఆర్మీ వినియోగిస్తున్నది. అయితే సైనిక విన్యాసాల్లో ఆ ట్యాంక్ ఎందుకు పేలింది అన్న దానికి ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు బంగ్లాదేశ్ ఆర్మీకి చెందిన అంతర సేవల ప్రజా సంబంధాల డైరెక్టరేట్ (ఐఎస్‌పీఆర్) పేర్కొంది. మిలిటరీ డ్రిల్ సందర్భంగా చైనా తయారీ యుద్ధ ట్యాంక్ పేలుడుకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నాతోపాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?

### మీడియా ప్రతినిధులపై కేరళ మాజీ సీఎం ఆగ్రహం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09 వార్త సంధ్య:**
కేరళ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మీడియా ప్రతినిధులపై తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు గురించి స్పందించాలంటూ మీడియా ప్రతినిధులు వెంటపడడంతో ఆయన సహనం కోల్పోయారు. "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అని వారిపై చిరాకుపడ్డారు. మీడియాతో మాట్లాడకుండానే కారెక్కి వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళితే.. బుధవారం చంగనచేరికి వెళుతుండగా మార్గమధ్యంలో విజయన్ మధ్యాహ్నం కల్లిస్సేరిలోని పీడబ్ల్యూడీ రెస్ట్ హౌస్‌లో ఆగారు. అప్పటికే అక్కడ వేచి ఉన్న మీడియా ప్రతినిధులు, ఆయన కారు దిగగానే చుట్టుముట్టి ఈడీ కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అయితే విజయన్ మౌనంగా రెస్ట్ హౌస్‌లోకి నడిచారు. విలేకరులు ఆయన్ను అనుసరిస్తూ లోపలికి వెళ్లి మళ్లీ అవే ప్రశ్నలు అడిగారు. వాష్‌రూమ్ గదిలోకి వెళ్లే





ముందు వెనక్కి తిరిగిన విజయన్ తీవ్ర అసహనంతో.. "నేను ఇక్కడికి వచ్చింది మిమ్మల్ని కలవడానికి కాదుష అన్నారు. "నేను ఎక్కడికి వెళితే అక్కడికి వస్తారా.. బాత్రూమ్‌లోకి వెళ్లినా వదలరా..?" అని ప్రశ్నించారు. అనంతరం గదిలోకి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత బయటకు వచ్చి మౌనంగానే తన వాహనంలో చంగనచేరికి వెళ్లిపోయారు. పినరయి విజయన్, ఆయన కుమార్తె టీ వీణ, అల్లుడు, ఎమ్మెల్యే పీఏ మహమ్మద్ రియాస్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఈడీ ఇటీవల రాష్ట్ర పోలీస్ చీఫ్‌కు సిఫార్సు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 66 (2) ప్రకారం ఈడీ తన దర్యాప్తు వివరాలను, ఆధారాలను పోలీసులకు పంపింది. ఈ నేపథ్యంలో మీడియా ఆయనను వివరణ కోరే ప్రయత్నం చేయగా ఈ ఘటన చోటుచేసుకుంది. విజయన్ మీడియా పట్ల ఇలా కఠినంగా వ్యవహరించడం ఇది మొదటిసారి కాదు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దశాబ్దాలుగా కొనసాగుతున్న వారపు కేబినెట్ అనంతర మీడియా సమావేశాన్ని రద్దు చేశారు. 2017లో తిరువనంతపురంలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలతో సమావేశానికి వెళ్లినప్పుడు మీడియా ప్రతినిధులను 'బయటకు వెళ్లండి' అంటూ గట్టిగా మందలించారు. ఇప్పుడు మరోసారి ఆయన తన పాత పంథానే కొనసాగించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై మళ్లీ అఘాయిత్యాలు..

### -వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువుల దారుణహత్య..!

**ఢాకా: సెప్టెంబర్ 09 వార్త సంధ్య:**
బంగ్లాదేశ్ లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరంగా మారుతున్న వేళ వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉన్నారు. తాజా ఘటనలతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్ లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తా హత్యకు గురయ్యాడు. అలీఫ్ చంద్ర దత్తా సోమవారం రాత్రి 8.30 గంటలకు మహాదేవ్‌పూర్ బజార్‌లోని తన నగల దుకాణం నుంచి ఇంటికి బయలుదేరాడు. రాత్రి 9 గంటల సమయంలో దులాల్‌పారా ప్రాంతంలోకి రాగానే కొందరు దుండగులు అతడిని అడ్డుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం



అతడి వద్ద ఉన్న బంగారం, 7 లక్షల బంగ్లాదేశీ టాకాలను దోచుకుని పారిపోయారు. తీవ్రంగా గాయపడిన దత్తాను కుటుంబసభ్యులు, స్థానికులు రాజ్‌షాహీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దత్తా మృతిచెందారు. ఇది కేవలం దోపిడీ ఘటననా..? మరేదైనా కక్ష ఉందా..? అన్నది ఇంకా తేలలేదని మహాదేవ్‌పూర్ పోలీసులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఇక కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల హిందూ మహిళ రాణి సుశీల్ హత్యకు గురైంది. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో హోనాక్ యూనియన్‌లోని తన ఇంట్లో ఆమె వంట చేస్తోంది. దొంగతనం కోసం ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన రాణి కేకలు వేయడంతో ఆమె ముఖాన్ని పట్టుకుని పలుమార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చకారియా ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటి తర్వాత మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలకు కొన్ని రోజుల ముందే రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురయ్యారు. బంగ్లాదేశ్‌లో హిందువులతోపాటు ఇతర మైనారిటీలపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో.. తాజాగా జరిగిన హత్యలు మరింత కలకలం రేపుతున్నాయి.

వార్త సంధ్య
vaartha sandhya

# స్టన్నింగ్‌గా 'సీన్' టైటిల్ టీజర్




ఇటీవలే విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య. ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో ప్రాజెక్ట్ సూర్య47. 'ఆవేశం' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాకు 'సీన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు హల్ చల్ చేసిన విషయం తెలిసిందే. అయితే అభిమానుల్లో నెలకొన్న క్యూరియాసిటీకి చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రానికి ముందుగా వార్తలు వచ్చినట్టుగా సీన్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టైటిల్ టీజర్ కూడా రిలీజ్ చేశారు. షార్ట్ అండ్ టీ షర్ట్‌లో నయా మేకోవర్‌లో కనిపిస్తూ స్టైలిష్ ఎంట్రీ ఇచ్చిఅదరగొట్టేస్తున్నాడు సూర్య. పోలీసాఫీసర్ భుజంపై చేయి వేసి జైలులో ఖైదీల మధ్య నుంచి నడుచుకుంటూ రావడం చూడొచ్చు. మొత్తానికి ఈ సారి సూర్యలోని నయా యాంగిల్‌నుచూపించబోతున్నట్టు టైటిల్ టీజర్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీలో సూర్యకు జోడీగా నజ్రియా నజీమ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, 'ప్రేమలు' ఫేమ్ మలయాళ యువ నటుడు నస్లెన్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. విభిన్నమైన యాక్షన్-కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మలయాళ సంగీత దర్శకుడు సుశిన్ శ్యామ్ పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా నవంబర్ 6, 2026న ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'రణబాలి' టీజర్‌తో విజయ్ దేవరకొండ మాస్ కంబ్యాక్..

### - ఊహించని విజువల్స్‌తో దుమ్మురేపిన టీజర్!




టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'టాక్సీ డ్రైవర్', 'శ్యామ్ సింగ రాయ్' వంటి విభిన్నమైన కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్ ఆసక్తిని పెంచగా.. తాజాగా విడుదలైన టీజర్ మాత్రం అంచనాలను మరింతగా పెంచేసింది. 'రణబాలి' టీజర్‌ను గమనిస్తే.. చరిత్ర పుటల్లో పెద్దగా ప్రస్తావనకు రాని ఓ స్వాతంత్ర్య సమరయోధుడి జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఈ కథను రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బ్రిటిష్ పాలన సమయంలో భారతీయులు ఎదుర్కొన్న అణచివేత, బాధలు, పోరాటాలను దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ చాలా హార్డ్ హిట్టింగ్‌గా చూపించినట్లు టీజర్‌తో అర్థమవుతోంది.సాధారణంగా స్వాతంత్ర్య పోరాటం నేపథ్యంలో వచ్చే సినిమాలకు భిన్నంగా.. ఇందులో కథను మరింత రా అండ్ ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేసినట్లు కనిపిస్తోంది. టీజర్‌లో కనిపించే వాతావరణం, పాత్రల డిజైన్, భారీ సెట్స్, యాక్షన్ బ్లాక్స్ సినిమాను మరో స్థాయిలో నిలబెట్టేలా ఉన్నాయి. టీజర్‌లో విలన్ పాత్రను కూడా అత్యంత క్రూరంగా, పవర్‌ఫుల్‌గా చూపించినట్లు కనిపిస్తోంది. హీరోకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకుడిని సాలిడ్‌గా ఎస్టాబ్లిష్ చేస్తూ.. ఆ తర్వాత విజయ్ దేవరకొండ పాత్రను ఎలివేట్ చేసిన విధానం టీజర్‌లో హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా విజయ్ ఎంట్రీ నుంచి వచ్చే సన్నివేశాలు అభిమానులకు ఫుల్ మీల్స్ అందించేలా ఉన్నాయి. డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ సీన్స్‌లో ఇప్పటివరకు చూడని కొత్త షేడ్స్‌లో విజయ్ కనిపించాడు. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది మరో డిఫరెంట్ పాత్రగా నిలిచే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. టీజర్‌లో ఆయన లుక్, నడక, చూపులు, డైలాగ్ చెప్పే విధానం చూస్తే.. నటుడిగా విజయ్ తనను తాను మరోసారి కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నించినట్లు అనిపిస్తోంది. ముఖ్యంగా పాత్రలోకి పూర్తిగా లీనమైన తీరు ఆకట్టుకుంటోంది. కొన్ని సన్నివేశాల్లో విజయ్ దేవరకొండ అనే స్టార్ కనిపించకుండా.. కేవలం 'రణబాలి' అనే పాత్ర మాత్రమే కనిపించేలా పెర్ఫార్మెన్స్ ఇచ్చినట్లు టీజర్ సూచిస్తోంది. ఈ సినిమాపై విజయ్ అభిమానుల్లో మరింత ఆసక్తి పెరగడానికి ఇదే ప్రధాన కారణంగా మారింది. 'రణబాలి' టీజర్‌లో మరో ప్రధాన ఆకర్షణ సినిమా విజువల్స్. బ్రిటిష్ కాలం నాటి వాతావరణాన్ని తెరపైకి తీసుకురావడానికి భారీ సెట్స్‌తో పాటు సినిమాటిక్ ఫ్రేమింగ్‌ను ఉపయోగించినట్లు కనిపిస్తోంది. కెమెరా వర్క్ కూడా టీజర్‌కు మరింత బలాన్ని ఇచ్చింది. యాక్షన్ సన్నివేశాలు, యుద్ధ వాతావరణం, పాత్రల ఎమోషన్స్‌ను కెమెరాలో క్యాప్చర్ చేసిన విధానం సినిమాపై అంచనాలను పెంచుతోంది. పెద్ద స్క్రీన్‌పై ఈ విజువల్స్ మరింత అద్భుతంగా ఉండే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీజర్‌లో వినిపించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాకు ఉన్న ఇంటెన్సిటీని మరింత పెంచేలా ఉంది. యాక్షన్, ఎమోషన్, దేశభక్తి అంశాలకు తగ్గట్టుగా సంగీతాన్ని డిజైన్ చేసినట్లు అనిపిస్తోంది. టీజర్‌ను చూస్తున్నంతసేపు ప్రేక్షకుడిని కథలోకి లాగేసేలా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పనిచేసింది. కొంతకాలంగా సరైన కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ దేవరకొండకు 'రణబాలి' ఒక కీలకమైన సినిమా. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ లాంటి విభిన్నమైన కథలను తెరకెక్కించే దర్శకుడు ఉండటంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

# ముంబైకి శ్రీలీల షిఫ్ట్..!

### బాలీవుడ్ మూవీలపైనే ధ్యాస?



దక్షిణాది చిత్రసీమలో తన డ్యాన్స్, గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉంటూ వరుస టాలీవుడ్ సినిమాల్లో నటించిన ఈ బ్యూటీ.. ఇక ముంబైకి శాశ్వతంగా షిఫ్ట్ అయ్యేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తుండటంతో ముంబైలో సొంత ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కోసం శ్రీలీల వెతుకుతున్నట్లు సమాచారం. ఇప్పటికే యువ హీరో కార్తీక్ ఆర్యన్‌తో పాటు పలువురు బాలీవుడ్ కథానాయకుల సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్న ఆమె.. దక్షిణాది నుంచి బాలీవుడ్‌లో తన మార్క్ చూపించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ముంబైకి షిఫ్ట్ అయితే టాలీవుడ్‌కు శ్రీలీల దూరమవుతారా? అనే చర్చ కూడా మొదలైంది. హైదరాబాద్ నుంచి బాలీవుడ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగితే రెండు పరిశ్రమల్లోనూ అవకాశాలను కొనసాగించవచ్చని అభిమానులు, సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రస్తుతం శ్రీలీల ముంబై షిఫ్ట్ వార్త ఎంతవరకు నిజమవుతుందో చూడాలి.

# అందంతో ఆకట్టుకున్న ఆషికా

### -సర్దార్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆషికా రంగనాథ్..

### - బ్లాక్ అండ్ వైట్ శారీలో అదిరిపోయే లుక్

కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ నటించిన 'సర్దార్ 2' తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్న ఈ వేడుక అభిమానుల్లో సందడి నింపింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్ ఆషికా రంగనాథ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆషికా రంగనాథ్ ఎంతో స్టైలిష్‌గా కనిపించారు. బ్లాక్ అండ్ వైట్ స్ట్రిప్స్‌తో కూడిన చీరలో ఈవెంట్‌కు హాజరైన ఆమె.. సంప్రదాయ, ఆధునిక శైలుల కలయికగా కనిపించారు. చీరకు తగ్గట్టుగా బ్లాక్ కలర్ డిజైనర్ బ్లౌజ్‌ను ధరించారు. బ్లౌజ్‌పై ఉన్న నెట్ డిజైన్, ప్రత్యేకమైన నెక్ లైన్ ఆమె లుక్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి లూజ్‌గా వదిలిన హెయిర్, సింపుల్ మేకప్‌తో ఆషికా తన అందాన్ని మరింత హైలైట్ చేశారు. పొడవాటి ఇయర్ రింగ్స్ ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి హంగు ఆర్బాటం లేకుండా ఎలిగెంట్‌గా కనిపిస్తూ ఫోటోగ్రాఫర్లకు పోజులిచ్చారు. ముఖ్యంగా చీర కొంగును స్టైలిష్‌గా క్యారీ చేస్తూ, చేతులు జోడించి చిరునవ్వుతో ఆమె ఇచ్చిన పోజులు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు హాజరైన అభిమానులు ఆషికాను చూసి సందడి చేశారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



# నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న 'మండాడి'




సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'మండాడి' నేడు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్‌పై మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంపై ఇప్పటికే సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మహిమా నంబియార్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ కీలక పాత్రలు పోషించారు. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ఈ సినిమాను అత్యంత భారీ ఎత్తున విడుదల చేస్తోంది. తాజాగా ఈ చిత్ర సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకి యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. మూవీ చూసిన సెన్సార్ టీం సభ్యులు అద్భుతంగా వచ్చిందని అభినందించారు. ముఖ్యంగా ఇందులో వచ్చే బోట్ సీక్వెన్సెస్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయని, థియేటర్లలో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టడం ఖాయమని కొనియాడారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, మైండ్ బ్లోయింగ్ ట్రైలర్ సినిమాపై హైప్‌ను రెట్టింపు చేశాయి. మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఎస్.ఆర్. కథిర్ విజువల్స్ ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో గ్రాండ్‌గా, విజువల్ ఫీస్ట్‌లా మలిచాయి.పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బురాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్సులు మాస్, యాక్షన్ ప్రియులను థ్రిల్ చేయనున్నాయి. స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించడం ఈ ప్రాజెక్ట్‌కి బలాన్ని చేకూర్చింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతున్న ఈ చిత్రానికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్భుతంగా జరుగుతున్నాయి. బుక్ మై షోలో ప్రతి గంటకూ వేలాది టికెట్లు అమ్ముడవుతుండటం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. సుహాస్, సూరి ఇద్దరి కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించే చిత్రంగా నిలవబోతోంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.